# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

17.10.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 117 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## బీసీ రిజర్వేషన్లపై దక్కని ఊరట



- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

02

## వెనక్కి తగ్గేది లేదు



### న్యాయనిపుణులతో చర్చించి ముందుకు

- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సీఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయాలు.. హాజరు కాని కొండా సురేఖ

**హైదరాబాద్, అక్టోబర్ 16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్–2 టెండర్లపై చర్చించారు.

మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ



ఇప్పుడు ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు

.. వివరాలు 2లో

## వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి.. భవిష్యత్‌లో పెట్టకండి
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరిక



.. వివరాలు 3లో

## గజం 3,10,000



02

రాయదుర్గంలో మరోసారి భూముల వేలం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల వేలానికి మరోసారి సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం పరిధిలోని నాలెడ్జ్ సిటీలో గజానికి రూ. 3,10,000 రిజర్వ్ ధరను నిర్ణయించినట్లు టీజీఐఐసీ పేర్కొంది.

## రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు



మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు

మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 2లో

## మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

- ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170 మంది మావోలు
- లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోం మంత్రి అమిత్ షా



మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు.

02



## మల్లోజుల బాటలో ఆశన్న

ఛత్తీస్‌గడ్ సీఎం విష్ణుదేవ్ ఎదుట లొంగుబాటు

02



## పీయూ స్నాతకోత్సవం

- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

02

## ముజ్రా పార్టీ భగ్నం

- పట్టుబడిన రాజకీయ ప్రముఖులు
- అదుపులో 33 మంది యువతి, యువకులు
- లింగంపల్లి సప్తగిరి ఫామ్‌హౌస్‌లో గుట్టుగా నిర్వహణ
- 2.45 లక్షల నగదు, మద్యం సీసాలు, 11 కార్లు స్వాధీనం



03

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

కొండాసురేఖకు మీనాక్షి సున్నిత హెచ్చరిక

03



## నా సమస్యలను కాంగ్రెస్ పెద్దలకు వివరించా

పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

మంత్రి కొండా సురేఖ

కాంగ్రెస్ నేతలు మహేశ్ గౌడ్,

వివరాలు 3వ పేజీలో

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
2 కరీంనగర్ శుక్రవారం 17 అక్టోబర్ 2025

# జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

## ఇప్పుడు ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు



**హైదరాబాద్, అక్టోబరు 16:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# మల్లోజుల బాటలో ఆశన్న

## సీఎం విష్ణుదేవ్ ఎదుట లొంగుబాటు



**రాయపూర్, అక్టోబర్ 16 :** మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన అగ్రనేత ఆశన్న ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగిపోయాడు. ఆయన ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నాడు.ఇప్పటికే మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఆశన్న అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవరావు జనజీవన స్రవంతిలో కలిశారు. ఆయనతో పాటు 130 లొంగిపోయారు. ఆశన్నతో పాటు 130 మంది మావోయిస్టులను బీజాపూర్ పోలీసులు బస్సులో తరలించారు. ఈ క్రమంలో లొంగిపోయిన నక్సలైట్లందరూ తమ వద్ద ఉన్న ఆయుధాలను అప్పగించి సరెండర్ అయ్యారు. వరుస పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు ఆయుధాలు వదిలి పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. అగ్ర నేతలు కూడా సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం ముగించి.. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు.

# రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

## మోడీ నాతో చెప్పి.. హామీ కూడా ఇచ్చారు

## మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, అక్టోబర్ 16 :** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు.ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

# స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

## దీపావళి కోసం నాసిరకం స్వీట్లు గుర్తింపు

**హైదరాబాద్, అక్టోబర్ 16:** దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో స్వీట్ షాపులపై జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని 43 స్వీట్ షాప్స్ లో 3 రోజుల పాటు అధికారులు ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గడువు ముగిసిన పదార్థాలు స్వీట్ల తయారీలో వాడుతున్నట్లు గుర్తించారు. స్వీట్ షాప్ లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని అధికారులు తెలిపారు. మిఠాయిలల్లో ప్రమాదకరమైన సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారించారు. వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీపావళి గిరాకీ ఎక్కువగా వస్తుందని నాసిరకంగా టన్నుల కొద్దీ స్వీట్స్ తయారు చేస్తుండటంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు హెచ్చరించారు. నిబంధనలు పాటించని స్వీట్ షాప్స్ కి నోటీసులు, భారీ పెనాల్టీలు విధించినట్లు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

మొదటి పేజీ తరువాయి



మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సిఎస్ అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ వేశారు. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ




**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

- ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170 మంది
- లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్‌షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్ లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు. లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.



# గజం రూ. 3,10,000!

**హైదరాబాద్, అక్టోబర్16:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల వేలానికి మరోసారి సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం పరిధిలోని నాలెడ్జ్ సిటీలో 4,718.22 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని వేలం వేయడానికి టీజీఐఐసీ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. గజానికి రూ. 3,10,000 రిజర్వ్ ధరను నిర్ణయించినట్లు టీజీఐఐసీ పేర్కొంది. ఈ భూమికి సంబంధిచిన ఈ-వేలం నవంబర్ 11న మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు టీజీఐఐసీ కార్యాలయంలో జరుగుతుందని తెలిపింది. ఇటీవల రాయదుర్గంలో టీజీఐఐసీ 18.67 ఎకరాలను వేలానికి పెట్టింది. తొలి విడతలో 7.67 ఎకరాలను వేలం వేయగా ఎకరం భూమి రూ. 177 కోట్లు పలికింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన భూముల వేలంలో ఇది అత్యధిక ధర. 7.67 ఎకరాల భూమిని రూ. 177 కోట్ల చొప్పున రూ. 1,356 కోట్లకు ఎంఎస్ఎం రియాల్టీ సంస్థ దక్కించుకుంది. ఈసారి గజానికి రూ. 3,10,000 అంటే ఎకరాకు రూ. 124 కోట్లుగా వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది.

# ఘనంగా పీయూ స్నాతకోత్సవం




**మహబూబ్‌నగర్, అక్టోబర్16:** మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో గురువారం నాలుగో స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షత వహించారు. ప్రతిభ చాటిన 75 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 12 మందికి పీహెచ్‌డీ పట్టాలను అందజేసి అభినందనలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మన్నె సత్యనారాయణ రెడ్డికి మొట్టమొదటిసారిగా గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్, పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాస్ కలిసి అందజేశారు.

# నా సమస్యలను కాంగ్రెస్ పెద్దలకు వివరించా

- పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు
- మంత్రి కొండా సురేఖ
- కాంగ్రెస్ నేతలు మహేశ్ గౌడ్, మీనాక్షితో సురేఖ భేటీ



**హైదరాబాద్, అక్టోబర్ 16:** తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. నా సమస్య పరిష్కరించేం దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. దెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్‌ని తాను ఇవాళ కలిశానని చెప్పుకొచ్చారు మంత్రి సురేఖ. తాను చెప్పాల్సింది చెప్పానని తెలిపారు. జరుగుతున్న విషయాల గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు చెప్పుకొచ్చారు. వాళ్ళు ఏ నిర్ణయం తీసుకున్నా సరే పాటిస్తానని స్పష్టం చేశారు. తన ఆలోచనలు, ఇబ్బందులని కాంగ్రెస్ పెద్దలకు చెప్పానని వివరించారు మంత్రి కొండా సురేఖ. పార్టీ పెద్దలు కూర్చొని మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. జరిగిన విషయాలన్నింటినీ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లానని.. భారం అంతా పార్టీ పెద్దలపైనే ఉంచానని స్పష్టం చేశారు. విచారణ చేసి త్వరలో నిర్ణయం చెబుతామని పార్టీ పెద్దలు చెప్పారని పేర్కొన్నారు. పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా.. వారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

**కొండాసురేఖకు మీనాక్షి సున్నిత హెచ్చరిక**

**హైదరాబాద్, అక్టోబర్ 16:** తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

# వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?

- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి.. భవిష్యత్‌లో పెట్టకండి
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సీపి సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబర్ 16:** వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

# ఆసియా కప్ హీరో తిలక్ వర్మకు సన్మానం

**సన్మానం చేసిన మన శంకర వరప్రసాద్ గారు**



**హైదరాబాద్, అక్టోబర్ 16:** ఆసియా కప్ హీరో, యువ క్రికెటర్ తిలక్ వర్మ మెగా స్టార్ చిరంజీవి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో 'మనశంకర వరప్రసా ద్‌గారు' చిత్రం షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా సెట్ కు వచ్చిన తిలక్ వర్మను చిరు సత్కరించారు. ఇటీవల ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా సాధించిన ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్ తిలక్ వర్మను అభినందించారు. హైదరాబాద్‌కు చెందిన యువ సంచలనం తిలక్ వర్మ టాలెంట్, అంకితభావం , పోరాట స్ఫూర్తిని మెగాస్టార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో భాగంగా, మూవీ సెట్‌లో తిలక్ వర్మ కేక్ కట్ చేశారు. చిరంజీవి స్వయంగా అతనికి ఆసియా కప్ ÷నైల్ నాటి ప్రత్యేక ఫోటోను బహుమతిగా అందించారు. ఈ అరుదైన క్షణంలో చిరంజీవితో పాటు హీరోయిన్ నయనతార, దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి, కాస్ట్యూమ్ డిజైనర్ సుష్మిత కొణిదెల కూడా పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి, అభిమానుల నుండి ప్రశంసలు దక్కుతున్నాయి. దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ÷నైల్లో తిలక్ వర్మ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఈ విజయం తర్వాత పలువురు క్రీడా ప్రముఖులు, రాజకీయ నాయకులు అతడిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇప్పుడు మెగాస్టార్ నుండి అభినందన అందుకోవడంతో తిలక్ వర్మ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన 'మీసాల పిల్ల' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని రికార్డులు సృష్టిస్తోంది. ఈ సినిమాతో మెగాస్టార్ బాక్సాఫీస్ వద్ద మరో పెద్ద హిట్ కొట్టడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సురేఖ ఓఎస్డీ గురించి తెలియదు

**తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు**

**కాంగ్రెస్ నేత కొండా మురళి**

**హనుమకొండ, అక్టోబర్ 16:** మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.



# ఫామ్‌హౌస్‌లో ముజ్రా పార్టీ

**పట్టుబడిన రాజకీయ ప్రముఖులు**

**అదుపులో 33 మంది యువతి, యువకులు**

**లింగంపల్లి సప్తగిరి ఫామ్‌హౌస్‌లో గుట్టుగా నిర్వహణ**

**2.45 లక్షల నగదు, మద్యం సీసాలు, 11 కార్లు స్వాధీనం**



**హైదరాబాద్, అక్టోబర్ 16 :** నగర శివారులోని ఓ ఫామ్‌హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న ముజ్రా పార్టీని పోలీసులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా, మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ సమీపంలో గల సప్తగిరి ఫామ్‌హౌస్‌లో బుధవారం రాత్రి కిట్టీ పార్టీ పేరుతో అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎస్ఐ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ సందర్భంగా 33 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో 8 మంది యువతులు, 25 మంది యువకులు ఉన్నారు. వారి నుండి రూ. 2.45 లక్షల నగదుతో పాటు 11 కార్లు, 25 సెల్‌ఫోన్లు, విలువైన మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఫామ్‌హౌస్ నిర్వాహకుడు రుద్రశెట్టి సప్తగిరి ఈ ముజ్రా పార్టీని నిర్వహిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. ఈ మేరకు ముజ్రాపార్టీలో పాల్గొన్న యువతీ, యువకుల పేర్లను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ మధు తెలిపారు. కాగా, ముజ్రా పార్టీ నిర్వహిస్తూ పట్టుబడిన వారిలో పలువురు రాజకీయ ప్రముఖులు ఉన్నట్లు సమాచారం. దీంతో నిందితులను మీడియా కంట పడకుండా పోలీసులు ఒక్కొక్కరిని పోలీస్ స్టేషన్ నుండి పంపించి వేశారు. మీడియా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వడానికి కూడా నిరాకరించారు. ముజ్రా పార్టీలో పట్టుబడిన వారి పట్ల పోలీసులు చూపిన ప్రేమ పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జూబ్లీహిల్స్ ఎన్నికలో మద్దతు ఇవ్వండి

**సీపీఐ(ఎం)ను కోరిన టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్**



**హైదరాబాద్, అక్టోబర్ 16:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్‌కు మద్దతివ్వాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం జరుగుతున్న పోరాటంలో ప్రభుత్వంతో కలిసి రావాలని సీపీఐ(ఎం)ను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో ఆయన భేటీ అయ్యారు. పార్టీ నగర కమిటీతో చర్చలు జరుగుతున్నాయని, ఈ నెల 20న జరిగే తమ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తామని జాన్‌వెస్లీ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. దీనిపై మహేశ్‌కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.జ్యోతి, టి. సాగర్, మల్లు లక్ష్మి, అబ్బాస్, బండారు రవికుమార్, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

**ఐకెపి కేంద్ర సిబ్బందికి కడియం హెచ్చరిక**



**జనగామ, అక్టోబర్ 16:** రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులను.. కేంద్ర నిర్వాహకులు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో వారికి సహాయంగా ఉండి తగిన విధంగా చేయూత ఇవ్వాలన్నారు. నమిలిగొండలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్నా రైతులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం– రైతు ప్రభుత్వమని దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ ఏడాది నుంచి ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా అందించడానికి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయం తీసుకుందని కొనియాడారు. ధాన్యం కొనుగోలు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రైతులకు మద్దతు ధరలు ఇవ్వడం, పూర్తి ధాన్యం కొనడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు.

# రోగులకు భరోసా కల్పించండి

**చేవెళ్ల, అక్టోబర్ 16:** రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వైద్యం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. చికిత్సకు వచ్చిన వారికి భరోసా కల్పించాలని అన్నారు. వారికి మనోధైర్యం ముఖ్యమని అన్నారు. గురువారం ఆయన తాండూరు జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ విద్యార్థుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులన్నీ తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న నీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పక్షం రోజుల్లోగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో వినయ్ కుమార్, ఆర్ఎంవో ఆనంద్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# గుజరాత్ మంత్రుల సంచలన నిర్ణయం

- కేబినేట్ మొత్తం రాజీనామా
- నేడు కొత్త కేబినేట్ ప్రమాణం



**అహ్మదాబాద్, అక్టోబర్ 16:** గుజరాత్ రాష్ట్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. గుజరాత్ కేబినెట్‌లోని మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. సీఎం భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16మంది మంత్రులంతా తమ పదవులకు గుడ్‌బై చెప్పారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించడంతో మంత్రులంతా రాజీనామా చేయాల్సి వచ్చింది. శుక్రవారం కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు విస్తరించనున్నారు' అని వెల్లడిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంత్రివర్గ విస్తరణలో భాగంగా సగం మంది వరకూ పాత మంత్రులే ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే 10 మంది వరకూ కొత్త వారిని మంత్రులుగా తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ధర్మేంద్ర సిన్హ్, రిషికేశ్ పటేల్, ముఖేష్ పటేల్, భూపేంద్రసింగ్ చుడాసమా తిరిగి తమ మంత్రి పదవులను దక్కించుకునే అవకాశం ఉందని.. అలాగే కనుభాయ్ దేశాయ్, రాఘవ్జీ పటేల్, కున్వర్జీ బవలియా, మురుభాయి బెరా స్థానంలో కొత్త వారిని తీసుకునే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాగా, ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో సీఎం పటేల్ సహా 17మంది మంత్రులు ఉన్నారు. ఎనిమిది మంది క్యాబినెట్ స్థాయి మంత్రులు కాగా.. మిగతా వారు సహాయ మంత్రులుగా ఉన్నారు. గుజరాత్ అసెంబ్లీలో మెత్తం 182 మంది సభ్యులు ఉన్నారు. ఈ 182 మంది సభ్యులున్న అసెంబ్లీలో 27 మంది లేదా మొత్తం సభలో 15శాతం మంది మంత్రులు ఉండొచ్చు. మరోవైపు నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరవుతారని భావిస్తున్నారు. ఈ మేరకు గురువారం నాటికి బీజేపీ ఎమ్మెల్యేలంతా గాంధీనగర్‌కు చేరుకోవాలని పార్టీ సైతం ఆదేశాలు జారీ చేసింది. అయితే, మంత్రి పదవులు ఎవరెవరికి దక్కుతాయనే అంశం ఇప్పుడు గుజరాత్ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## సంపాదకీయం



# తాయిలాలకు లొంగితే అంతే సంగతులు!

ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్టాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లంయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహర్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకంగా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

# రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదం

### నలుగురు సజీవ దహనం

**జయపుర, అక్టోబర్ 16:** రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కార్పియో కారు ఓ ట్రక్కు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. కారులో ఉన్న నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొన్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35), శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనే నలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# నిమిషప్రియ కేసులో స్టే కొనసాగుతోంది

### మరణశిక్ష అమలుపై సుప్రీంకు కేంద్రం వివరణ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని గురువారం సుప్రీంకోర్టుకు కేందప్రభుత్వం వెల్లడించింది. తీవ్రమైన పరిణామాలు ఏమీ జరగలేదని తెలిపింది. ఈ భారతీయ నర్సును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తోన్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారు. ఇప్పటివరకు మంచి విషయం ఏంటంటే.. తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోకపోవడమేనని వెల్లడించారు. ఈ వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే.. ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. తర్వాత ఆ వ్యక్తి ప్రియను వేధించి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. 2016లో అతడిపై ప్రియ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. కానీ, వారు ఆమెను పట్టించుకోలేదు. దీంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ, ఆ డోస్ ఎక్కువకావడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా.. సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేసి, మరణశిక్ష విధించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతానికి ఆ శిక్ష అమలు వాయిదాపడింది.

# ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

### పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం ● విపక్షనేత రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

# రష్యా చమురు విషయంలో మాట్లాడలేదు

### ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** రష్యా చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందని, ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ తనతో ఫోన్‌లో మాట్లాడారని కూడా ట్రంప్ చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. బుధవారం ఇద్దరు నాయకుల మధ్య ఎటువంటి ఫోన్ సంభాషణా జరగలేదని ప్రభుత్వం గురువారం తెలిపింది. గురువారం జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించింది. బుధవారం ఇద్దరు నాయకుల మధ్య ఎటువంటి ఫోన్ కాల్ జరగలేదని స్పష్టం చేసింది. బుధవారం వైట్ హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తామని భారత్ హామీ ఇచ్చిందని, ఉక్రెయిన్ యుద్ధంలో మాస్కోను ఒంటరిగా చేయడానికి ఇది పెద్ద అడుగు అని ట్రంప్ అభివర్ణించారు. ట్రంప్ వ్యాఖ్యలను అటు భారత విదేశాంగ శాఖ, రష్యా కూడా ఖండించాయి. ప్రస్తుత అస్థిర పరిస్థితుల్లో దేశంలోని వినియోగదారుల ప్రయోజనాలకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుందని, తమ దిగుమతి విధానాలు ఆ లక్ష్యం మేరకే ఉంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఇంధన ధరలు స్థిరంగా ఉంచడానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. మరోవైపు రష్యా విదేశాంగ శాఖ కూడా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించింది. భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు ఎంతో ముఖ్యమని, డిస్కౌంట్ ద్వారా పొందుతున్న చమురు వల్ల ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది.





# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

### న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు

### సుప్రీంను కోరిన పైలట్ సుమీత్ సభర్వాల్ తండ్రి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమిత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్ట కరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది. ఇప్పుడు దర్యాప్తుపై పైలట్ తండ్రి సుప్రీం గడప తొక్కారు. ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్లపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయని పిటిషనర్లు పేర్కొన్నారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' నియంత్రణలోని దర్యాప్తు బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు.

# బీసీ రాజ్యాధికారమే టీఆర్పీ లక్ష్యం



- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఏకం కావాలి.
- గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా సూచన.
- కరీంనగర్ జిల్లాలో టీఆర్పీ ముఖ్య నాయకుల సమావేశం

**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఆర్పీ పార్టీ ముఖ్య నాయకుల శమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై మాట్లాడుతూ టిఆర్పి పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం పుట్టిన పార్టీ టీఆర్పీ పార్టీ అని తెలిపారు. గతంలో అగ్రవర్ణ నేతల చేతిలో సామాన్య వర్గాలు ఎన్నో సార్లు మోసపోయాయని, ఇకపై రాజకీయ అధికారం సామాన్యుల చేతుల్లో ఉండాలన్న లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు స్థాపించారన్నారు. త్వరలోనే కరీంనగర్ జిల్లాలో టిఆర్పి జెండా ఎగురవేయడంతో పాటు, జిల్లా కార్యాలయం ప్రారంభం కాబోతుందని అన్నారు. యధావిధిగా అదే రోజు మల్లన్న ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి మన పార్టీలోకి చేరికలు కుడా వుంటాయని, స్పష్టం చేశారు. మండలాలలో ఉన్న నాయకులు గ్రామాగ్రామానికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తూనే సామాజిక న్యాయం సాధన దిశగా కృషి చేయాలని పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని తెలియజేసారు. తెలంగాణ రాష్టంలో బీసీల హక్కుల, సామాజిక న్యాయం, మరియు ప్రజల ఆత్మగౌరవం కోసం తీన్మార్ మల్లన్నతో కలసి పనిచేయాలని ప్రతి ఒక్కరు పార్టీకి సైనికుడిగా పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. త్వరలో కరీంనగర్ జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసే విధంగా అందరూ కలిసి కష్టపడాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ నాయకులు శివరాత్రి మోహన్, భుత్కూరి మధు, దురుశెట్టి చెందు, మంతెన శ్రీకాంత్, ఓర్సు రాజు, మొహమ్మద్ సులేమన్, షేక్ చాంద్ పాషా, మొహమ్మద్ మహబూబ్ అలీ, దారముల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయిపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఫిర్యాదు

**స్వయంగా ఎల్ఎండీ ఠాణాకు కవ్వంపల్లి ● రసమయిపై ఐటీ యాక్ట్ కింద కేసు**

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై కేసు నమోదైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఎల్ఎండీ ఎస్సై వివరాల ప్రకారం.. మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లిని రసమయి బాలకిషన్ తీవ్రంగా బూతులు తిడుతూ ఆ ఆడియోను స్వయంగా ఎమ్మెల్యేకు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఎల్ఎండీ ఠాణాలో ఫిర్యాదు చేయగా, ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం ఆ ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# కలెక్టర్‌ను కలిసిన జన విజ్ఞాన వేదిక

**నేటి సాక్షి, కరీంనగర్:** జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో డిసెంబర్‌లో కరీంనగర్ వేదికగా నిర్వహించబోయే రాష్ట్రస్థాయి 'చెకుముకి సంబరాలు' సైన్స్ టాలెంట్ టెస్ట్ సందర్భంగా గురువారం కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని జన విజ్ఞాన వేదిక రాష్ట కమిటీ మర్యాద పూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక గత 35ఏళ్లుగా చేస్తున్న కృషిని వివరించడంతో పాటు కలెక్టర్ గౌరవ సభ్యత్వం స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఆడపిల్ల చదువు ప్రాముఖ్యతను తెలియజేసే కవితా జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రాజేశ్వర్, కార్యదర్శి రాజా, రామ చంద్రయ్య, లక్ష్మారెడ్డి, బీఎన్ రెడ్డి, వరప్రసాద్, రామ రాజు, సంపత్, రమేశ్, ఆర్. వెంకటేశ్వర్ రావు, శంకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.






# కపాస్ కిసాన్‌పై పత్తి రైతులకు అవగాహన

**రైతులు డౌన్ లోడ్ చేసుకొని, వివరాలు నమోదు చేసుకోవాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

**పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు**

**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పత్తి రైతులకు కపాస్ కిసాన్ పై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తెలిపారు. పత్తి సాగు చేసే రైతులకు సీసీఐ అందించే మద్దతు పొందేందుకు కపాస్ కిసాన్ యాప్ సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ అప్లికేషన్ లో రైతుల వివరాలు నమోదు చేసుకుంటేనే తమ పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఆయా మండలాల్లో తమ శాఖ అధికారులు రైతులకు యాప్ డౌన్ లోడ్ చేసుకునే విధానం, వివరాల నమోదు, స్లాట్ బుకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని డీఏఓ తెలిపారు. జిల్లాలోని పత్తి సాగు చేసే రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు.



వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు బీమా మహేశ్ ఎల్ఎల్ఎంలో ఉస్మానియా యూనివర్సిటీ సీటు సాధించడంపై పలువురు అభినందించారు. ఈ సందర్భంగా న్యాయవాది బీమా మహేశ్‌ను గురువారం సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, జూనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ పుప్పాల భానుకృష్ణ, న్యాయవాదులు సన్మానించారు.
- నేటి సాక్షి, వేములవాడ

# లక్ష్మీగణపతి ఉత్సవాలకు తరలిరండి

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** 22ఏళ్ల కింద అలుగునూర్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన లక్ష్మీగణపతికి ఆలయాన్ని నిర్మించి, త్వరలో ప్రారంభించబోతున్నట్లు ఆలయ చైర్మన్ కంది అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆలయకమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. నవంబర్ 6వ తేదీన శాంతి మంత్రపఠనం, కంకణధారణ, కలశపూజ, గణపతి పూజ, దీక్ష వస్త్రధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, అంకురారోహణ, నాంది సమారాధన, యాగశాల సంస్కారం, నవగ్రహ, వాస్తు, యోగిని మాతృక, క్షేత్రపాలక మండప ఆరాధనలు, శోడశ కలశపూజ, 7న స్థాపితా దేవత పూజ హవనములు, మహా స్నపనం, సామూహిక కుంకుమార్చన, ధాన్యాధివాసం, పుష్పదివాసం, ఫలాదివాసం, శయ్యాదివాసం, 8న యంత్ర ప్రతిష్ట, కలశపూజ, గణపతి పూజ, గర్భగుడి ప్రవేశం, గ్రామ ప్రతిష్ట, వాస్తుబలి, యోగి బలి, మాతృక బలి, తదితర కార్యక్రమాలు ఉంటాయని పురోహితులు శంతన్ శర్మ తెలిపారు. అలాగే 5వ తేదీన మధ్యాహ్నం సిద్ధిబుద్ధి సహిత లక్ష్మీగణపతి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.



## దాతలు ముందుకురావాలి..

స్వయంభూ లక్ష్మీగణపతి ఆలయ నిర్మాణానికి సహకరించేందుకు దాతలు ముందుకు వచ్చి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ కంది అశోక్ రెడ్డి కోరారు. ఎంతో మహిమ కలిగిన గణపతి ఆలయ నిర్మాణంలో ఇప్పటికే ఎంతో దాతలు వారివంతు ఆర్థికసాయం అందించి ఆలయ నిర్మాణంలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు కంది లక్ష్మీనారాయణరెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, కంది రాంచంద్రారెడ్డి, జాప రవీందర్ రెడ్డి, ఎర్రం అనంతరెడ్డి, జాప నాగరాజు, సింగిరెడ్డి జీవన్ రెడ్డి, కాసం సంపత్ రెడ్డి, కంది శ్యాంసుందర్ రెడ్డి, లింగారెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, మహేష్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సురేందర్, మహేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్జీఎఫ్ క్రీడలు

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ వాలీబాల్ క్రీడలు గురువారంతో ముగిశాయి. అండర్%-%19 స్థాయిలో శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి, మొదటి బహుమతిని అందుకున్నారు. ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి హాజరై, బహుమతులు అందజేశారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ.. ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. గెలుపొందిన విద్యార్థులను డిఫెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె శ్యాంసుందర్ రెడ్డి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



# మెటా ఫండ్ మోసం కింగ్‌పిన్ అరెస్ట్

**నేటి సాక్షి, కరీంనగర్:** ఆన్‌లైన్‌లో 'మెటా ఫండ్' అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు (32 సం., మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి)ను కరీంనగర్ పోలీసులు నిన్న రాత్రి అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్ (56 సం.), బూర శ్రీధర్ (54 సం.), దాసరి రాజు (39 సం.), దాసరి రమేష్ (50 సం.), కట్ల సతీష్ (49 సం.) లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు. లోకేశ్వర్‌రావు నకిలీ 'మెటా ఫండ్' ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు. రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు. బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు. చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు. కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్-%××% టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావును బుధవారం రాత్రి ఎల్ఎండీ అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఆన్‌లైన్ ద్వారా అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే జాగ్రత్త వహించాలని, తప్పుదోవ పట్టించే యాప్‌లు లేదా అనుమానాస్పద పెట్టుబడి పథకాలలో డబ్బు పెట్టి మోసపోవద్దని కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ జిల్లా పోలీస్ తెలియజేశారు. మోసాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్100 / 1930 (సైబర్ హెల్ప్‌లైన్) కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే

**నేటి సాక్షి, సిరిసిల్ల:** క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే అన్నారు. గురువారం ఆయన నేరాల నియంత్రణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, సిబ్బంది పట్టణాలు.. గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో తస్సబంధాలు కొనసాగించాలని సూచించారు. గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన త్వరగా ఉన్నతాధికారులకు చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణ కోసం సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతూ, మైనర్ డ్రైవింగ్ చేస్తూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఆర్ఐలు మధుకర్, రమేశ్, యాదగిరి, ఎస్ఐ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సవాలకు తరలిరండి



**ప్రజానావ, తిమ్మాపూర్:** 22ఏళ్ల కింద అలుగునూర్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన లక్ష్మీగణపతికి ఆలయాన్ని నిర్మించి, త్వరలో ప్రారంభించబోతున్నట్లు ఆలయ చైర్మన్ కంది అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆలయకమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. నవంబర్ 6వ తేదీన శాంతి మంత్రపఠనం, కంకణధారణ, కలశపూజ, గణపతి పూజ, దీక్ష వస్త్రధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, అంకురారోహణ, నాంది సమారాధన, యాగశాల సంస్కారం, నవగ్రహ, వాస్తు, యోగిని మాతృక, క్షేత్రపాలక మండప ఆరాధనలు, శోడశ కలశపూజ, 7న స్థాపితా దేవత పూజ హవనములు, మహా స్నపనం, సామూహిక కుంకుమార్చన, ధాన్యాధివాసం, పుష్పదివాసం, ఫలాదివాసం, శయ్యాదివాసం, 8న యంత్ర ప్రతిష్ట, కలశపూజ, గణపతి పూజ, గర్భగుడి ప్రవేశం, గ్రామ ప్రతిష్ట, వాస్తుబలి, యోగి బలి, మాతృక బలి, తదితర కార్యక్రమాలు ఉంటాయని పురోహితులు శంతన్ శర్మ తెలిపారు. అలాగే 5వ తేదీన మధ్యాహ్నం సిద్దిబుద్ధి సహిత లక్ష్మీగణపతి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

### దాతలు ముందుకురావాలి..

స్వయంభూ లక్ష్మీగణపతి ఆలయ నిర్మాణానికి సహకరించేందుకు దాతలు ముందుకు వచ్చి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ కంది అశోక్ రెడ్డి కోరారు. ఎంతో మహిమ కలిగిన గణపతి ఆలయ నిర్మాణంలో ఇప్పటికే ఎంతో దాతలు వారివంతు ఆర్థికసాయం అందించి ఆలయ నిర్మాణంలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు కంది లక్ష్మీనారాయణరెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, కంది రాంచంద్రారెడ్డి, జాప రవీందర్ రెడ్డి, ఎర్రం అనంతరెడ్డి, జాప నాగరాజు, సింగిరెడ్డి జీవన్ రెడ్డి, కాసం సంపత్ రెడ్డి, కంది శ్యాంసుందర్ రెడ్డి, లింగారెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, మహేష్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సురేందర్, మహేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లకు అనుమతివ్వాలి

**నేటి సాక్షి, గంభీరావుపేట:** గంభీరావుపేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడానికి ట్రాక్టర్లకు అనుమతి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానిక తహశీల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ తదితరులు ఉన్నారు.

# రిజర్వేషన్లు సాధించి తీరుతాం



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు
- రేపటి బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపు

**నేటి సాక్షి, సిరిసిల్ల:** బీసీల రిజర్వేషన్లు సాధించి తీరుతామని, 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా ఈ నెల 18న రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు. గురువారం ఆయన సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించగా, బంద్‌కు అన్ని ప్రజా సంఘాలు మద్దతిచ్చాయి. ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్‌కు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ, బీఆర్ఎస్, టీజేఎస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయన్నారు. బంద్‌కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, మిగతా విద్యా సంస్థలు, ఆర్టీసీ, హోటల్స్ అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి సహకరించాలని కోరారు. అగ్రవర్ణాలకు మేం వ్యతిరేకం కాదని, ఒకరిద్దరూ అగ్రవర్ణ వ్యక్తులు చేయడంతో బీసీల నోటికాడి ముద్దను ఎత్తుకుపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. అలాంటి వ్యక్తులతో సమాజంలో కులాల మధ్య విద్వేషాలు ఏర్పడతాయన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో వేసిన కేసులను వెంటనే ఆ వ్యక్తులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు సాధించుకునే వరకు జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కత్తెర దేవదాస్, బొజ్జ కనకయ్య, బొప్పు దేవయ్య, చొక్కాల రామ్, భిక్షపతి, మల్లేశం, అంజయ్యలతో పాటు నాయకులు తడుక కమలాకర్, కందుకూరి రామాగౌడ్, బండారి బాల్ రెడ్డి, బోయిన శ్రీనివాస్, తోట్ల మల్లేశం యాదవ్, కంచర్ల రాజు, చొక్కి కైలాసం, ఇల్లంతకుంట తిరుపతి, కుసుమ ప్రభాకర్, బూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్, సోమాజిగూడలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బీ. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అజారుద్దీన్, కార్పొరేటర్ పీ. విజయారెడ్డి, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, సీనియర్ నాయకులు భవానీ శంకర్, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- నేటి సాక్షి, ఖైరతాబాద్






# భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు



- సమ్మక్క, సారక్క జాతర ముగిసే వరకూ ఆలయ అభివృద్ధి పనులు వాయిదా వేయాలి
- ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలి
- మాజీ ఎంపీ వినోద్ కుమార్, బీఆర్ఎస్ వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ

**నేటి సాక్షి, వేములవాడ:** త్వరలో జరగనున్న సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. గురువారం వేములవాడ పట్టణంలోని చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ నిధులతో పునర్నిర్మించాలని, శృంగేరి పీఠం ఆదేశాల మేరకు ముందుకు సాగాలని పనులు ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ ఆలయాన్ని రాతి కట్టడాలతో వేయ్యేళ్లు ఉండేలా నిర్మించి, చారిత్రక వైభవాన్ని తీసుకొచ్చేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హడావుడిగా స్టీల్ కాంక్రీటులతో ఆలయాన్ని ఆదరాబాదరగా నిర్మించేందుకు తొందరపడుతున్నారని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. కీలక సమ్మక్క సారక్క జాతర సమయంలో ఆలయాన్ని మూసివేసి పనులు ప్రారంభించడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని, ఆలయ అభివృద్ధి పనులు వచ్చే జనవరి వరకు వాయిదా వేయాలని వినోద్ కుమార్ సూచించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం ఆలయ నిధులు ఎట్టి పరిస్థితిలో కూడా ముట్టుకోవద్దని, ప్రభుత్వమే నిధులిచ్చి ఆలయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారినా ప్రభుత్వం మాత్రం స్థిరంగా ఉంటుందని, ఈ వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రవీణ్, సెస్ మాజీ డైరెక్టర్ రాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు విజయ్, క్రాంతి, మహేశ్, పార్టీ సీనియర్ నాయకులు రవి, శ్రీకాంత్, అహ్మద్, రాజేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేతులెత్తేస్తే మన పని అయిపోయినట్లే!



### నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే ఓడిపోతావు.. విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్

భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన X అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు. గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్–స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.

# ఆర్‌సీబీకి కోహ్లీ గుడ్ బై చెప్పనున్నాడా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పనున్నాడా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించిన కమర్షియల్ కాంట్రాక్ట్‌పై కోహ్లీ సంతకం చేయలేదనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఐపీఎల్ ప్లేయర్ కాంట్రాక్ట్, కమర్షియల్ కాంట్రాక్ట్ మధ్య వ్యత్యాసాన్ని వెల్లడిస్తూ కైఫ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో చేశాడు. కోహ్లీ ఎక్కడికి వెళ్లడని, ఆర్‌సీబీలోనే కొనసాగుతాడని స్పష్టం చేశాడు.విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతున్నాడా అంటే లేదు ఫ్రెండ్స్. కోహ్లీ తన మొదటి, చివరి మ్యాచ్‌ను బెంగళూరు తరఫున మాత్రమే ఆడుతానని వాగ్దానం చేశాడు. కాబట్టి ఈ విషయంలో అతను ఏ మాత్రం వెనక్కితగ్గడు. కానీ ఆర్‌సీబీతో కమర్షియల్ డీల్‌పై కోహ్లీ సంతకం చేయలేదనే ప్రచారం జరుగుతుంది. అయితే ఇక్కడ అందరూ తెలుసుకోవాల్సింది ఏంటంటే.. ఫ్రాంచైజీతో రెండు ఒప్పందాలు ఉంటాయి. ప్లేయర్‌గా.. కమర్షియల్‌గా ఆటగాళ్లు ఒప్పందాలు చేసుకోవాల్సి ఉంటుంది.ఆర్‌సీబీ కమర్షియల్ కాంట్రాక్ట్‌పై కోహ్లీ సంతకం చేయకపోవడానికి ఓ కారణం ఉంది. ఆర్‌సీబీకి కొత్త యజమాని వచ్చే అవకాశం ఉంది. కొత్తవారి రాకతో ఫ్రాంచైజీ నిర్ణయాలు మారవచ్చు. అందుకే కోహ్లీ వేచి చూస్తున్నాడు. ఒకవేళ యజమాని మారితే.. కొత్త చర్చలు జరుగుతాయి. ఇవన్నీ తెర వెనుక జరిగే విషయాలు. వీటిపై స్పష్టమైన సమాచారం లేదు. కోహ్లీ కూడా వేచి చూస్తున్నాడు. కోహ్లీ ఇప్పుడే తన ఆటను తిరిగి మొదలు పెట్టాడు. ఆర్‌సీబీ కూడా ఇప్పుడే టైటిళ్లను గెలవడం ప్రారంభించింది. విరాట్ కోహ్లీ 650o పరుగులు చేసి టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్ 2023లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ. అతను ఫామ్‌పై ఎలాంటి సందేహం అక్కర్లేదు. అతని అసలు ఆట ఇప్పుడే మొదలైంది. కోహ్లీ ఎక్కడకు వెళ్లడు. ఆర్‌సీబీ కోసమే ఆడుతాడు. అభిమానులకు మాట ఇచ్చాడు. కాబట్టి ఆ మాట తప్పడు.



# గణనీయంగా తగ్గిన ఐపీఎల్ బ్రాండ్ విలువ

### గత ఏడాది కంటే 8 శాతం మేర పతనం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అన్న విషయం తెలిసిందే. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా ఎదగడానికి ఈ లీగ్ ప్రధాన కారణం. 2008లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ వస్తోంది. అయితే, ప్రతి సంవత్సరం కొత్త శిఖరాలను తాకుతున్న ఈ టీ20 లీగ్ ఖ్యాతికి తాజాగా వచ్చిన ఒక నివేదికతో పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఐపీఎల్ బ్రాండ్ విలువ గణనీయంగా తగ్గింది.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌గా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ బ్రాండ్ విలువలో ఈ ఏడాది భారీగా క్షీణత నమోదైంది. గత సంవత్సరం కంటే ఈసారి ఏకంగా 8 శాతం మేర బ్రాండ్ విలువ తగ్గింది. గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ విలువ రూ. 82,700 కోట్లుగా ఉండగా, తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం అది రూ. 76,100 కోట్లకు పడిపోయింది. వార్షిక మూల్యాంకన నివేదికను విడుదల చేసే డీడీ అండ్ అడ్వైజరీ ప్రకారం.. ఐపీఎల్ విలువ తగ్గడం ఇది వరుసగా రెండో సంవత్సరం. 2023లో దీని విలువ రూ. 92,500 కోట్లుగా ఉండేది. ఐపీఎల్‌కు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయని బియాండ్ 22 యార్డ్స్ నివేదిక వెల్లడించింది. 2024లో ప్రముఖ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలు డిస్నీ స్టార్, వయాకామ్ 18 విలీనం కావడంతో మీడియా హక్కుల కోసం పోటీ తగ్గింది. దీంతో ఐపీఎల్ బ్రాడ్‌కాస్టింగ్ విలువపై ప్రభావం పడింది.భారత ప్రభుత్వం ఈ ఏడాది రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించింది. ఐపీఎల్‌కు స్పాన్సర్లుగా ఉన్న అనేక కంపెనీలు ఈ రంగానికి చెందినవే కావడంతో లీగ్ ఆదాయ వనరులకు గండి పడింది.ఈ రెండు ప్రధాన కారణాల వల్ల ఐపీఎల్ ఎకోసిస్టమ్ విలువ భారీగా పడిపోయింది. 2023లో రూ. 92,500 కోట్లుగా ఉన్న లీగ్ విలువ, ప్రస్తుతం రూ. 76,100 కోట్లకు చేరుకోవడంతో.. ఐపీఎల్ వ్యవస్థ దాదాపు రూ. 16,400 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ ఒక పండుగలాంటిది. రెండు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఒకరితో ఒకరు తలపడటం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ లీగ్ విలువ పతనం భారత క్రికెట్‌కు కాస్త ఆందోళన కలిగించే అంశమే.



# పెర్త్‌లో ఎవరికి బెర్త్

### ఎవరు బెంచ్‌కే పరిమితం ... గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్

### యశస్వి జైస్వాల్‌కు నిరాశేనా... 19న ఆస్ట్రేలియాతో తొలి వన్డే

భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పెర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. ఈ సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్‌గా లేరు. టెస్ట్ తర్వాత వన్డేలకు కూడా శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు. గిల్ సారథ్యంలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. పెర్త్‌లో ఎవరికి అవకాశం దక్కుతుంది, ఎవరు బెంచ్‌కే పరిమితం కానున్నారు. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీని కారణంగా యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. కోహ్లీ వన్డే రికార్డు విషయానికి వస్తే, 302 మ్యాచ్‌లలో 14,181 పరుగులు చేశాడు. మరో 54 పరుగులు చేస్తే, వన్డే ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కుమార్ సంగక్కరను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంటాడు. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే అవకాశం ఉంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. అయ్యర్ 70 వన్డేలలో 2,845 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం ఉంది, ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఆరో స్థానంలో ఆడవచ్చు. అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు, అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్–టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు.స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు.

# భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమి



జూనియర్ హాకీ టోర్నీ సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025లో భారత్‌కు మరో పరాజయం ఎదురైంది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ హాకీ టీమ్ 2–4 తేడాతో ఓటమిపాలైంది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టీమిండియాకు ఇది రెండో పరాజయం.భారత్ తరఫున కెప్టెన్ రోహిత్(22వ నిమిషం), అర్ష్‌దీప్ సింగ్(60వ నిమిషం) గోల్స్ చేశారు. ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్ప్రాల్ (39వ నిమిషం, 42వ నిమిషం), ఆండ్రూ పాట్రిక్ (40వ నిమిషం), కెప్టెన్ డిలన్ డౌనీ (51వ నిమిషం) గోల్స్ సాధించారు.మ్యాచ్ తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ప్రారంభమైన కాసేపటికే టీమిండియాకు పెనాల్టీ కార్నర్ లభించింది. ఈ అవకాశాన్ని భారత కెప్టెన్ రోహిత్ గోల్‌గా మలిచాడు. ఆ వెంటనే 25వ నిమిషంలో అమిర్ అలీ గోల్ కోసం ప్రయత్నం చేయగా.. ఆస్ట్రేలియా గోల్ కీపర్ అడ్డుకున్నాడు. మూడో క్వార్టర్‌లో ఆసీస్ వరుగా మూడు గోల్స్ నమోదు చేసి పైచేయి సాధించింది.39వ నిమిషంలో అద్భుతమైన మూవ్‌తో ఆస్కార్ స్ప్రాల్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. 40వ నిమిషంలో ఆండ్రూ పాట్రిక్ గోల్ కొట్టగా.. మరో రెండు నిమిషాల వ్యవధిలోనే మరో గోల్ కొట్టిన ఆస్కార్ ఆసీస్ ఆధిక్యాన్ని మూడింతలు చేశాడు. ఆఖరి క్వార్టర్‌లో డిలన్ డౌనీ గోల్ కొట్టి విజయాన్ని ఖాయం చేశాడు. మ్యాచ్ చివరి నిమిషంలో అర్ష్‌దీప్ సింగ్ గోల్ చేసినా ఫలితం లేకపోయింది. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను శుక్రవారం ఆతిథ్య మలేసియాతో ఆడనుంది. పాయింట్స్ టేబుల్‌లో భారత్ రెండు విజయాలు రెండు ఓటములతో రెండో స్థానంలో కొనసాగుతుండగా.. ఆస్ట్రేలియా 3 విజయాలు ఒక డ్రాతో అగ్రస్థానంలో ఉంది.



# అభిషేక్ శర్మ, స్మృతి మంధానకు అరుదైన అవార్డ్!



టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు అరుదైన ఐసీసీ అవార్డ్ దక్కింది. సెప్టెంబర్ నెలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఈ ఇద్దరి ఆటగాళ్లకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ వరించింది. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన విషయం తెలిసిందే.ఈ టోర్నీలో 7 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ శర్మ 200 స్ట్రైక్‌రేట్, 44.58 సగటుతో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ అందుకున్నాడు. అతని విధ్వంసంతో ఈ టోర్నీలో టీమిండియా ఏకపక్ష విజయాలు నమోదు చేసి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ రేటింగ్ పాయింట్స్ సొంతం చేసుకున్న అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా కూడా కొనసాగుతున్నాడు. ఈ ప్రదర్శనతో అభిషేక్ శర్మ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్‌కు నామినేట్ అయ్యాడు. అతనితో పాటు ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ కూడా ఈ అవార్డ్ రేసులో నిలిచాడు. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో రాణించిన జింబాబ్వే ప్లేయర్ బ్రియాన్ బెన్నెట్ కూడా పోటీ పడగా.. అభిషేక్ శర్మకే ఈ అవార్డ్ వరించింది. అభిషేక్ శర్మ కెరీర్‌లో ఇదే తొలి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ కావడం గమనార్హం. ఈ అవార్డ్ గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ ఐసీసీ అవార్డ్ గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. కీలకమైన మ్యాచ్‌లు గెలిపించినందుకు ఈ అవార్డు దక్కడం మరింత ఆనందంగా ఉంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల నుంచి కూడా విజయాలను అందుకునే జట్టులో భాగంగా ఉన్నందుకు గర్వంగా ఉంది. టీ20 ఫార్మాట్‌లో ఇటీవల మేం సాధించిన విజయాలు.. మా టీమ్ కల్చర్, పాజిటివ్ మైండ్ సెట్‌కు ప్రతిబింబం.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మంధాన అద్భుత ప్రదర్శన కనబర్చింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 58, 117, 125 పరుగులతో సత్తా చాటింది. మూడు మ్యాచ్‌ల్లో 77 సగటుతో 308 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో మంధాన 50 బంతుల్లోనే సెంచరీ బాది ఆకట్టుకుంది. మంధానతో పాటు సౌతాఫ్రికా బ్యాటర్ టాజ్మిన్ బ్రిట్స్, పాకిస్థాన్ ప్లేయర్ సిద్రా అమిన్ ఈ అవార్డ్ రేసులో నిలవగా మంధాననే వరించింది. ఈ అవార్డు తనకు ప్రోత్సాహకం వంటిదని మంధాన తెలిపింది. ఇలాంటి అవార్డులు తన ఆట మరింత మెరుగయ్యేందుకు ఉపయోగపడుతాయని చెప్పింది. తన లక్ష్యం ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం, జట్టుకు విజయాలు అందించడమేనని స్పష్టం చేసింది.



# పెద్ది నుంచి త్వరలో లవ్ సాంగ్

రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది. దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో పెద్ది విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఉప్పెన బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.






## కాంతారా చాప్టర్1 కు దీపావళి వెలుగులు

హిట్ మూవీ కాంతారకు ప్రీక్వెల్‌గా తెరకెక్కి ఆ చిత్రానికి మించిన విజయం అందుకుంది కాంతార చాప్టర్ అక్టోబరు 2న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా 12 రోజుల్లో రూ.675 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. దీపావళిని పురస్కరించుకుని కొత్త ట్రైలర్ను చిత్ర బృందం గురువారం విడుదల చేసింది. సినిమాలోని పలు కీలక సన్నివేశాలతో రూపొందించిన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. స్వీయ దర్శకత్వంలో రిషబ్‌శెట్టి హీరోగా నటించిన సంగతి తెలిసిందే.

## వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం

తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో అరసన్ మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న అరసన్‌ను తెలుగులో సామ్రాజ్యం పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ కింగ్ డమ్ మూవీకి వాయిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో సామ్రాజ్య పేరుతో డబ్ చేశారు. ఇప్పుడు అరసన్ మూవీని తెలుగులో సామ్రాజ్యంగా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి సామ్రాజ్యం అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ బాద్ షా మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా సామ్రాజ్యం ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.

## సక్సెస్‌కు రవితేజ ఎదురుచూపు



మాస్ మహరాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం మాస్ జాతర జనం ముందుకు రాబోతోంది. ధమాకాతర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు. నేను శైలగ, ఉన్నది ఒకటే జిందగీ, రెడ్ వంటి రొమాంటిక్, యాక్షన్ మూవీస్ ను తీసిన అనుభవం కిశోర్ తిరుమలకు ఉంది. పైగా అతనిది మంచి పెన్. రవితేజ సరసన ఈ సినిమా ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ స్పెయిన్ లో జరుగుతోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు మొదట్లో అనార్కలి అనే టైటిల్ అనుకున్నారు. కానీ ఇప్పుడీ సినిమాకు భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే పేరు పెట్టబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాబోయే సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా నిలుస్తుందని అంటున్నారు. ఇది ఫ్యామిలీ డ్రామా. ఇక రవితేజ చేయబోతున్న 77వ చిత్రాన్ని శివ నిర్వాణ డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషీ సినిమాలను తెరకెక్కించిన శివ నిర్వాణ ఈసారి థ్రిల్లర్ డ్రామాను తీయబోతున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని ప్రొడ్యూస్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ తన వయసుకు తగ్గ పాత్ర చేస్తాడని అంటున్నారు. ఇక రవితేజ చేయబోతున్న 78వ సినిమాను కళ్యాణ్ శంకర్ డైరెక్ట్ చేస్తాడని సమాచారం.



## వరుస సినిమాలతో అనుపమ దూకుడు

మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన డ్రాగన్ మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా పరదా. తెలుగులో సినిమా బండి, శుభం చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాడ్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి కావడంతో అప్పట్లో సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం కిష్కింధపురి . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో రాక్షసుడు మూవీలో నటించిన అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన కిష్కింధపురి థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన ది పెట్ డిటెక్టివ్ అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది. నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. ఇక శుక్రవారం ఆమె నటించిన తమిళ చిత్రం బైసన్ విడుదల కాబోతోంది. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సీనియర్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా నటించాడు. కబడ్డీ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. బైసన్ తెలుగు వర్షన్ ఓ వారం తర్వాత 24న విడుదల కాబోతోంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన పరియేరుమ్ పెరుమాళ్‌లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ బైసన్‌లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది. మరి ఈ రెండు సినిమాల్లో ఏదైనా ఆమెకు మెమొరబుల్ హిట్ ను అందిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
17 అక్టోబర్ 2025


# ఉపాధ్యాయులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

- డిసెంబర్ 9 లోపు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి
- లేనియెడల పిఆర్టియు ఉద్యమ బాట.
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి



**నేటి సాక్షి (కరీంనగర్) :** PRTU TS కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన TNGO ఫంక్షన్ హాల్ కరీంనగర్ నందు జరిగిన సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మేనిఫెస్టోలో 100 రోజులలోపు ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పి.ఆర్.సి, డిఏలు పెండింగ్ బిల్స్ ఇస్తామని మాట ఇచ్చి ఆశలు చూపి అధికారము లోకిరావడం జరిగిందని ఇందులో మొదటి తారీకున జీతాలు తప్ప ఏ ఒక్క సమస్యను పూర్తిగా పరిష్కారం చేయలేకపోయిందని ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ ను సంవత్సరాల కొద్దీ పెండింగ్లో పెట్టి వారినీ తీవ్ర ఇబ్బంది పెడుతున్నదని 30 సంవత్సరాలు కడుపు కట్టుకొని పైసా పైసా కూడా కొట్టుకొని దాచుకున్న సొమ్మును ఇవ్వకపోవడం ఉద్యోగుల హక్కులను కాలరాయడమే, కొంతమంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థిక పరిస్థితి బాగాలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించిందనీ డిసెంబర్ 9 లోపు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే కలిసివచ్చే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ఉద్యమ కార్యాచరణ పిఆర్టియు ప్రకటిస్తుందని ఎవరు ముందుకు రాని సందర్భంలో పిఅర్టియు ఒక్కటే ఉద్యమ బాటలో పయనిస్తోందని ఎవరు నిరాశ నిస్పృహలకు గురికావద్దని గతంలో సంఘ ఆధ్వర్యంలో అనేక జీవోలు తెచ్చి ఉద్యోగులు ఉపాధ్యాయుల ఒడిలో పోసిందని, తన జెండా ఎజెండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమేనని ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయనని ప్రకటించారు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సీనియర్లకే మండల విద్యాధికారులుగా ఇచ్చే ఉత్తర్వులు త్వరలో వస్తాయని తెలియజేశారు. తొలుత జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి స్వాగతోపన్యాసం తెలుపుతూ కరీంనగర్ జిల్లా సంఘ పక్షాన చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాలకు సంపూర్ణ సూచనలు సలహాలు ఇస్తున్నటువంటి రాష్ట్ర నాయకులకి 16 మండలాల అధ్యక్ష కార్యదర్శులకు ప్రాథమిక సభ్యులకి సభాముఖంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్ రెడ్డి తమ సుదీర్ఘ 28 పేజీల ప్రధాన కార్యదర్శి నివేదిక లో ఈ సంవత్సర కాలంలో చేసిన ప్రాతినిధ్యాలు సమస్యల సాధనలు పర్యటనలు ఆర్థిక నివేదిక తో పాటు పి ఆర్ టి యు ప్రాతినిధ్యంతో 21 గ్రామాలకు 17% హెచ్ఆర్ఏ వచ్చిన సందర్భాన్ని తెలియపరుస్తూ దీనికి సహకరించిన ప్రతి డిపార్ట్మెంట్ వారికి మరియు కరీంనగర్ జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు తదుపరి ఆర్థిక నివేదిక సమర్పించ గా అందరూ ముక్తకంఠంతో దీన్ని ఆమోదించడం జరిగింది. పదోన్నతి పొందిన వందమంది ఉపాధ్యాయులకు జిల్లా శాఖ పక్షాన సన్మానించినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిసుంకరి బిక్షం గౌడ్, ఆడిట్ కమిట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మర్రి జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి, తిరుపతిరెడ్డి, జమీల్, దారం శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి



సిపిఐ నాయకులు డిమాండ్

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని వడ్లు కొనుగోలు కేంద్రాలని సిపిఐ నాయకులు గురువారం రోజున పరిశీలించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వరి కోతలు మొదలై కేంద్రాలకు వడ్లు వస్తున్నాయని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు . రైతుల దగ్గర దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను దగా చేస్తున్నారని తునికలా కొలతలు శాఖ అధికారు ల పర్యవేక్షణ కరువు అయింది అని ఎవ్వరైనా పిర్యాదు చేస్తే తప్ప పట్టించుకోరు అని ప్రతీ గ్రామం లో అధికారులు పర్యవేక్షణ చేయాలనీ అన్నారు రైతులకు టార్పాలిన్లు వడ్లు పట్టే జల్లెడ మంచినీటి వసతులు కల్పించాలి అని అన్నారు అకాల వర్షాలు ఉన్నందున రైతు లకు దళారులు చెప్పిన రేటుకె ఇస్తున్నారు. అని ప్రభుత్వం చోరువా చూపి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు. తూకం లో అవకాతవకలు లేకుండా చూడాలి అని అన్నారు. రా కార్యక్రమంలో మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతలా అంజిరెడ్డి మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య గన్నేరు వారం సిపిఐ కార్యదర్శి బోయిని మల్లయ్య సహాయ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారిఎండీ నాయిమ్ దామా సంపత్ కాంతలా విజేందర్ రెడ్డి పబ్బతి మల్లారెడ్డి కాంతలా నర్సింహా రెడ్డి కూనా నర్సయ్య కాంతలా కొండల్ రెడ్డి తాటికొండ రాజు పండుగ రవీందర్ రెడ్డి కాంతలా రాజిరెడ్డి కోర్వి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహన

- ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ క్రైమ్స్ పై ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు అదేవిధంగా టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గాని ఇంస్టాగ్రామ్ లో గాని పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శబరి వల్లే నేను ఈ రోజు శ్రీశైలం వచ్చానన్న మోడీ



- శబరి నీకు నా ఆశీస్సులు.. అన్న మోడీ..
- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని పొగర్తలతో ముంచిన ప్రధాని మోడీ.

**నేటి సాక్షి 16 నంద్యాల జిల్లా శ్రీశైలం అక్టోబర్ :** శ్రీశైలం పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఉదయం 10.15 గంటలకు నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయం కు చేరుకున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహమ్మద్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తదితరులు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన మంత్రికి మంత్రులు, ఎంపీ లను పరిచయం చేస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీ సీఎం పరిచయం చేస్తుండగా వెంటనే స్పందించిన ప్రధాని మోడీ శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. పార్లమెంట్ లో పలుమార్లు సార్ శ్రీశైలం రండి, శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలనీ పిలిచారని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోడీ జీ మీరు ఎలా ఉన్నారు? సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి అనగానే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసు ఆమె నన్ను చాలాసార్లు శ్రీశైలానికి రమ్మని పిలుచుకు వచ్చింది. శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. శబరి మీకు నా ఆశీస్సులు అని ప్రధాన మంత్రి అనగానే అక్కడ ఉన్న మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యంకు గురైయ్యారు. ప్రధాన మంత్రి అందరి ముందు పొగడడంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందంకు అవదులులేవు.

# గన్నేరువరం ఎంపీడీవో గా శ్రీనివాస్ రెడ్డి బాద్యతలు స్వీకరణ



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాస్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులతో, సిబ్బందితో సమావేశమయ్యారు. మండల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తన ప్రధాన లక్ష్యంగా నిర్ధేశించుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరియు ప్రజా సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని విభాగాలతో సమన్వయం చేస్తామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు మరియు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గన్నేరువరం మండలం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎంపీడీవో. హామీ ఇచ్చారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి



**నేటి సాక్షి అనంతగిరి :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో తెలంగాణ శబరిమలైగా పేరొందిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష పూనిన స్వాములకు 58 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.దీనిలో భాగంగా గురువారం అన్నదానం సుమారు 500 మంది స్వాములు బిక్ష సేకరించారనీ ఆలయ చైర్మన్ గురుస్వామి కొండపల్లి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో. గాదం లింగయ్య. నరసింహారావు. మధు. వెంకటేశ్వర్లు. ఉపేందర్.అభినవ్. శ్రీను. రామకృష్ణ తదితర స్వాములు పాల్గొన్నారు

# పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను కలిసిన జిల్లా ఫారెస్ట్ అధికారి



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 16 :** ఇటీవల నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారిని గురువారం నాడు నారాయణపేట ఫారెస్ట్ అధికారి శ్రీ ప్రసాద్ రెడ్డి ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి గారు ఎస్పీ గారికి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన శిక్షణా



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 16 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ లోని జీవీక్ ఈఎంఆర్ ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి సిపిఆర్ విధానం ఎలా చేయాలి, అలాగే దాని ప్రాముఖ్యత ఏంటో గురించి ఈ ఏంటీ భరత్ కుమార్ విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 108 నారాయణపేట జిల్లా మేనేజర్ సి.రాఘవేంద్ర గారు,జూనియర్ కాలేజి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు గారు అంజనేయుయిల్ గారు, స్కూల్ సిబ్బంది సభ్యులు, పైలట్లు ఆనంద్, రాజు మరియు ఈ ఏంటీ భీంరెడ్డి లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు.

# బీటి రోడ్డు పనులు చేపట్టాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

- కొండ్రోని పల్లి గ్రామం బీటి రోడ్డు పనులు వెంటనే చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం
- నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్




**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 16 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కోండ్రోన్ పల్లి గ్రామంలో బీటీ రోడ్డు పనులు చేపట్టాలంటూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి కొండ్రంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు అటు విద్యార్థులు గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు పలుసార్లు మండల స్థాయి. జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చేపట్టడం లేదని ఆయన విమర్శించారు.. లాల్కోట క్రాస్ రోడ్డు నుండి పూసలపాడు కొండ్రంపల్లి కోటూరు గ్రామాలకు వెళ్లే రహదారి కంకర తేలి గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొండ్రంపల్లి బీటీ రోడ్డు గుంతలమయం కావడంతో కొండ్రంపల్లి గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు కూడా బందు కావడం జరిగిందని ఆయన వివరించారు. అటు మూడు గ్రామాల రైతులకు ప్రజలకు విద్యార్థులకు రాకపోక సౌకర్యాలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొండ్రంపల్లి లాల్కోట పూ సలపాడు వెళ్లే బీటీ రోడ్డు పనులు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామన్నారు. పలుసార్లు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఈ రోడ్డు విషయంపై విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. కొండ్రంపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుపై జిల్లాస్థాయి అధికారులు స్పందించకపోతే. మూడు గ్రామాల రైతుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో కొండ్రంపల్లి గ్రామస్తులు గ్రామం మాజీ సర్పంచ్ నర్సింలు, బాలరాజు, శాంతన్న, అబ్దుల్ హమీద్, మోహన్ రాజు, రామప్ప, పద్మా రెడ్డి, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపు

వెంకటేశ్వర స్వామి దేవాలయంలో



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ ( గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం హుండీ విప్పి లెక్కించగా ఒక లక్ష ఐదు వేల రెండు వందల అరవై ఏడు రూపాయలు వచ్చాయని జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం. రాజమొగిలి తెలిపారు . ఇట్టి హుండీ లెక్కింపులో ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు: నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, ఆలయ అర్చకులు బీర్ణంది నర్సింహచారి, EO: M. విక్రమ్, Jr.Ast: పెడివెల్లి నర్సయ్య, ఆలయ సిబ్బంది, లలిత ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు..

# విజయవాడ లో సౌత్ ఇండియా ఓబీసీ కార్యవర్గ ఎన్నిక

అధ్యక్షులు శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** విజయవాడలో ఈ నెల 12వ తేదీ జరిగిన సౌత్ ఇండియా ఓబీసీ సెమినార్ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని కార్యవర్గ ఎన్నిక జరిగిందని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జబ్బల శ్రీనివాసులు తెలిపారు గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నిక లో భాగంగా సౌత్ ఇండియా ఓబీసీ అధ్యక్షులుగా జబ్బల శ్రీనివాసులు ,గౌరవ అధ్యక్షుడుగా తట్టి అర్జున్ రావు గౌరవ సలహాదారుగా నమ్మే అప్పారావు యాదవ్ లతోపాటు 17 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు సౌత్ ఇండియా ఓబిసి కార్యవర్గానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు

# మరికల్ లో ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 16 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను అధికారులు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ లో మరికల్ మండల ఎంపీడీవో కొండన్న గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సురే మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ పరిశీలనలో బెలగొంది వీరన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటేకొన్న ఆంజనేయులు, నాయకులు రామకృష్ణారెడ్డి,, ఎన్ ఎస్ యూ వై నాయకులు అన్వర్ చెన్నయ్య రాఘవేంద్ర పెంట మీది రఘు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 69వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ క్రీడా పోటీలు



**నేటిసాక్షి ప్రతినిధి సిరిసిల్ల:** 69వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ క్రీడా పోటీలలో కుసుమరామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, సిరిసిల్ల విద్యార్థి జే సంతోష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు భద్రాది కొత్తగూడెం లో వచ్చే నెలలో జరుగుతాయి. ఇట్టి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు, విద్యార్థిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తాం



## ఎమ్మెల్యే డా. థామస్ హామీ

**నేటి సాక్షి, చిత్తూరు జిల్లా :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం,గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని ఐ.సీ.డీ.ఎస్ కార్యాలయంలో సీడీపీఓ పద్మ సునంద ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన " పోషణ్ మాహ్.. పోషకాహార మాసోత్సవాల " కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. థామస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. థామస్ మాట్లాడుతూ..జీడి నెల్లూరు నియోజకవర్గంలో మొత్తం 188 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, అందులో ప్రాథమిక అంగన్వాడి కేంద్రాలు 141, మినీ అంగన్వాడి కేంద్రాలుగా 47 ఉన్నాయని తెలిపారు.ఇందులో భాగంగా మన కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మన జీడి నెల్లూరు నియోజకవర్గంలో 43 అంగన్వాడి కేంద్రాలను ప్రాథమిక కేంద్రాలుగా మార్చడం జరిగిందని, రూ. 4 వేల రూపాయల జీతం నుండి 11,500 వేలుకు పెంచినట్లు గుర్తు చేశారు.ఈ ఆధునిక యుగంలో అంతర్జాతీయ ఆహారపు అలవాట్లు అలవాటుగా మారిపోయాయని, వాటిలో నిజానికి ఎలాంటి పోషక విలువలు లేదని సూచించారు. మన భారతీయుల సంస్కృతి, సాంప్రదాయాలతో ముడిపడి ఉన్న గ్రామీణ ఆహారపు అలవాట్లు, పంటలు, చిరుతిళ్లలోనే ఎంతో పోషక విలువలు దాగి ఉందన్నారు. రానున్న తరాలకు అంగన్వాడీ ఉద్యోగులు, కార్యకర్తలు తప్పకుండా వాటిని ప్రాథమిక వయసు నుండి పిల్లలకు అలవాటు చేయాలని అన్నారు. అప్పుడే వారు వయసుతోపాటు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదగడానికి అవకాశం ఉందని సూచించారు.అలాంటి పిండము స్థాయి నుండి శిశువులు ఎదగడానికి సేవలు చేస్తున్న అంగన్వాడీలైన మీరు ఎంతో గొప్ప సేవా దృక్పథం కలిగి ఉండడం అభినందించదగ్గ విషయం అన్నారు. అంగన్వాడీల సేవలను ఎమ్మెల్యే అభినందించారు.సీడీపీఓ అధికారిణి వారు చేసుకున్న వినతికి ఎమ్మెల్యే థామస్ తక్షణమే స్పందిస్తూ.. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సహకారంతో బోరు సౌకర్యం, వేపంజేరి గ్రామంలో శిథిలమైన అంగన్వాడి కేంద్రంతోపాటు ప్రహరీ గోడ పునర్నిర్మాణ పనులు, నెల్లేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం, జీడి నెల్లూరులోని అంగన్వాడి కేంద్రానికి తహసీల్దారు సహకారంతో దారి సౌకర్యం.. మొ. అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా హామీ ఇచ్చారు.

## సీడీపీఓ అధికారిణి పద్మ సునంద మాట్లాడుతూ..

పోషణ్ మాహ్ మాసోత్సవాలను గత సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తల్లీ, బిడ్డ ఆరోగ్య రక్షణ, వారికి పోషకాహార లోపం లేకుండా చూసుకోవడమే.. అన్నారు. మా విజ్ఞప్తికి స్పందించి 44 అంగన్వాడి కేంద్రాలలోని పునర్నిర్మాణ చర్యలు చేపట్టడానికి, నీటి వసతికి, ప్రహరీ గోడ నిర్మాణానికి, మార్గం సుముగం చేయడానికి సహకరించిన ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రూ. 11,500 రూపాయల జీతాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన నెలసరి జీతాన్ని అందించడానికి హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సీడీపీఓ అంగన్వాడి సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే థామస్ కు దుశ్శాలువ, పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషకాహారాలను ఎమ్మెల్యే స్వయంగా రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు.. శ్రీమంతం, పోషకాహార పదార్థాలను అందజేసి చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీర్వచనం పలికారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఇన్చార్జ్ రాజేంద్రన్, జనసేన ఇన్చార్జ్ యుగంధర్, మహిళ నాయకురాలు ఇందిరమ్మ, మండల అధ్యక్షుడు స్వామిదాస్ తో పాటు అంగన్వాడి సిబ్బంది, నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.,

# వికసిత్ భారత కు దిక్సూచి జాతీయ విద్యా విధానం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి గా నియమితులైన ప్రొఫెసర్ తాతా నర్సింగ్ రావు గారిని ఈ రోజు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం ( ఏ బి ఆర్ ఎస్ ఎం) ప్రతినిధులు జాతీయ సహ సంఘటన కార్యదర్శి శ్రీ గుంతా లక్ష్మణ్ జి గారి సమక్షంలో కలిసి ఉప కులపతి కి అభినందనలు తెలియజేసి సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ నరసింగా రావు గారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఉప కులపతి గా నియమితులు కావటం తన అదృష్టం అని విశ్వవిద్యాలయాన్ని పరిశోధన ,విద్య ,ఉపాధి, నైపుణ్యం మొదలైన విభాగాలలో అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్ళడానికి అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం వలన నేటి తరం విద్యార్థులకు ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా విద్య ఉపాధి, శిక్షణ నైపుణ్య రంగాలలో అత్యున్నత శిక్షణను అందించాలని, ఈ దిశగా విశ్వవిద్యాలయాలు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ప్రేయర్ వర్క్ ( ఏఎన్ఆర్ ఎఫ్) ద్వారా దాదాపు లక్ష కోట్ల నిధులను దేశంలో ఉన్నత విద్య విభాగములో పరిశోధన రంగాన్ని ప్రోత్సహించే దానికి కేటాయించిందని ఈ నిధులను పొందే దానికి ప్రతి విశ్వవిద్యాలయము వినూత్నమైనటువంటి రీసెర్చ్ ప్రపోజల్ తో ముందుకు వెళ్లాలని కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి రూసా పథకం కింద ప్రతి విశ్వవిద్యాలయానికి దాదాపు 100 కోట్ల నిధులను తరగతి గదులు, ప్రయోగశాలలు, వసతి గృహాలు మొదలైన వాటిని ఆధునికరించే దానికి మరియు నూతనంగా నిర్మించడానికి కేటాయించారని ఈ సదవకాశాన్ని ప్రతి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ ఏం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ విభాగం కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలసుబ్రమణ్యం, టీటీడీ విద్యాసంస్థల కన్వీనర్, ఎస్వీడబ్ల్యు పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం పద్మావతమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి రమేష్ బాబు, ఇంటర్మీడియట్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రియ వర్ధన బాబు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ( ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి .బాలాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

# నేడు గన్నేరువరం మండలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పర్యటన

- గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** నేడు గన్నేరువరం మండలంలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించనున్నారని గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు గన్నేరువరం మండలానికి చేరుకుని గుండ్లపల్లి X రోడ్డులో నూతన ఆర్చ్ నిర్మాణ కార్యక్రమ ప్రారంభం చీమలకుంటపల్లి, జంగపల్లి, హనుమజీపల్లి, గన్నేరువరం, మాదాపూర్ గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభిస్తారు మధ్యాహ్నం 3:00 గంటలకు గన్నేరువరం మండలంలోని లబ్ధిదారులకురైతు వేదిక వద్ద సీఎంఆర్ఎఫ్ -20 & కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి తెలిపారు .



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
17 అక్టోబర్ 2025


# అక్టోబర్ 18 బంద్ కు వ్యాపార, వాణిజ్య వర్గాలు సహకరించాలి

## ఎం ఎల్ సి -ఎల్ రమణ

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయం లో పత్రిక విలేఖరుల సమావేశంలో MLC యల్ రమణ మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ బి సి ల హక్కుల కోసం మద్దతు ఉంటుందని.. స్వాతంత్ర్యం సమయంలో బి సి ల పాత్ర ఘనని యమైనదని, అటువంటి బి సి వర్గాలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని, బలహీన వర్గాల ప్రజలకు కేసీఆర్ న్యాయం చేశారని చెప్పారు. మోడీ , రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పెట్టి 42%బి సి రిజర్వేషన్ బిల్ ను ఆమోదించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బి సి లకు బడ్జెట్ లో 10లక్షల కోట్లు పెట్టగా కేవలం 10 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. నామినేటెడ్ పదవుల్లో 42%రిజర్వేషన్, కాంట్రాక్టు లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. బి సి లు కన్నెర్ర చేస్తే



కాంగ్రెస్, బిజెపి పార్టీ లు కనుమరుగు అవుతాయని తెలిపారు. అక్టోబర్ 18 బంద్ కు వ్యాపార, వాణిజ్య వర్గాలు సహకరించాలని తెలిపారు.

# రేవా జగిత్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవం



- **అధ్యక్షులు గా నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి గా రాంరెడ్డి**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఆయిల్నేని నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నం రాంరెడ్డి, కోశాధికారిగా మామిడాల లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, నసీం అహ్మద్, కటకం ప్రభు, కరుణశ్రీ, బుర్ర గంగాధర్ లు ఎన్నికయ్యారు. గురువారం జగిత్యాల లో రిటైర్డ్ ఎంప్లాయిస్ పెద్ద ఎత్తున హాజరై కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమిటీ కార్యదర్శులుగా సింగని రాందాస్, రావు లపల్లి వెంకట రమణ,విమల, చంద్రమౌళి, సంఘని చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పిన్నంశెట్టి శ్రీనివాస్, మోర గోవర్ధన్, అంకం ప్రతాప్, అందె శ్రీనివాస్, బాదం పురుషోత్తం, పైడిపల్లి సత్యనారాయణ రావు, దిండిగాల మురళీకృష్ణ,చింతల రవీందర్ రెడ్డి, .రవీందర్ లు ఎన్నికయారు. ప్రచార కమిటీ కార్య దర్శులుగా గున్న దుబ్బయ్య, బాజోజి శ్రీనివాస్, శ్రీపాద వెంకట రాములు, మండలోజు ఉదయభాస్కర్, పోచయ్య, మానేరు శంకరయ్య, వేణుగోపాల్, దొడ్డ సత్యనారాయణ, రాజేందర్ రెడ్డి లు ఎన్నిక కాగా ఎన్నికల అధికారిగా కోహెడ చంద్రమౌళి,ఎన్నికల పరిశీలకులుగా గద్దె జగదీశ్వర చారి వ్యవహరించారు. ఏకగ్రీవంగా రేవా జగిత్యాల కమిటీని ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు.

# ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గురువారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయములో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత వానాకాలం & యాసంగి 2024-2025 CMR చెల్లింపుల పై మరియు ప్రస్తుతం వానాకాలం 2025-26 యొక్క వరిధాన్యం కొనుగోలు విషయములో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ వానాకాలం 2025-26 సీజన్ నందు 666500 MTs ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం సీజన్ లో వరి ధరలు గ్రేడ్ A- 2389/-, కామన్ ధరలు- 2369/- కలవు. ఈ సీజన్ కు గాను IKP - 137, PACS- 285 MEPMA -1 మొత్తం- 423 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం లో (92) బాయిల్డ్ మిల్లులు పాల్గొంటు న్నందున ప్రతి ఒక్క రైస్ మిల్లు వారు తప్పనిసరిగా 100% బ్యాంకు గ్యారెంటి DMCSC కార్యాలయములో సమర్పించాలి మరియు రైస్ మిల్లులో 50-60 హమలి




లను సమకు ర్చుకోవలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారిని త్వరితగతిన దిగుమతి చేసుకోవా లన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారము ఇవ్వవలసినదిగా తెలిపారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జితేంద్ర ప్రసాద్, జిల్లా రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్ అసోసియేషన్, ఇతర రైస్ మిల్లర్లు మరియు పౌరసరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి జగిత్యాల గారిచే జారీచేయునైనది.

# సేవా పథంలో లయన్స్ ముందంజ

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు మైక్ సెట్ విరాళం




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సమాజ సేవే ధ్యేయంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల చేపట్టిన సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. కోరుట్ల పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, కల్లూరు రోడ్ ప్రాంగణంలో మైక్ సెట్‌ను విరాళంగా అందజేశారు.

### మంచాల జగన్ దాతృత్వం ప్రశంసనీయం

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320+ చీఫ్ కోఆర్డినేటర్, సేవా తపనతో ముందుండే లయన్ మంచాల జగన్ గారు విద్యార్థుల అవసరాన్ని గుర్తించి స్వయంగా మైక్ సెట్‌ను అందించారు. ఆయన చేసిన ఈ దాతృత్వం పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, లయన్స్ సభ్యులు హర్షంగా స్వాగతించారు. ఈ సందర్భంగా లయన్ జగన్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ. 'విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి మైక్ సెట్ ఎంతో అవసరం. ఈ అవసరాన్ని తీర్చిన లయన్స్ క్లబ్, ముఖ్యంగా లయన్ మంచాల జగన్ గారికి ప్రత్యేక ధన్యవాదాల'ని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు మాట్లాడు తూ, 'ఇకపై పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు మరింత ఉత్సాహ భరితంగా సాగుతాయ'న్నారు.

### లయన్స్ క్లబ్ సేవా భావం కొనసాగుతుంది

క్లబ్ అధ్యక్షులు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ. 'లయన్స్ క్లబ్' కేవలం సేవా సంస్థ మాత్రమే కాదు. సమాజంలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ సహాయహస్తం అందించే వేదిక. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామ'ని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణలో కార్యదర్శి లయన్ ఏలేటి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ గుంటుక మహేష్ పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా హెడ్‌మాస్టర్ వడ్లకొండ గంగాధర్ వ్యవహరించారు.

# ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

## ధర్మారం ఆదర్శ పాఠశాలలో



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 16):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఆహార ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల తెలంగాణ సంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి మాట్లాడుతూ... "6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ఇళ్లలో తయారుచేసిన ఆహార పదార్థాలను ఫుడ్ ఫెస్టివల్ రూపంలో ప్రదర్శించారన్నారు. మక్కగడ్క, జొన్న అంబలి, గారెలు, సత్తు పిండి పదార్థాలు, గుడాలు, రాగి జావ, మిల్లెట్స్ వంటి పౌష్టికాహార వంటకాలు ఆకట్టుకున్నాయి," అని తెలిపారు. అలాగే విద్యార్థులందరూ ఈ కార్యక్రమం ద్వారా ఆహారపు ప్రాముఖ్యతను, పౌష్టిక విలువలను తెలుసుకోవడంతో చిన్న వయస్సు నుండే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరచుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేశారు.

# జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని వెన్య



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి కే జి ఎఫ్ క్రీడలలో గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని వెన్య పటేల్ జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ అధికారి శ్రీనివాస్ గురువారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అరుంధతి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు లాంటివి తప్పకుండా ఉండాలి విద్యార్థిని విద్యార్థులు మైదానాల్లో ఆడుకున్నప్పుడే వారిలో మానసిక భౌతిక వికాసం జరుగుతుందని అన్నారు అదే ఉద్దేశంతో మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీక్,హేమలత, సృజన పలువురు విద్యార్థులను అభినందించారు.

# హాస్పిటల్లో వ్యక్తి మృతిపై హాస్పిటల్ యాజమాన్యాన్ని విచారించిన..

## ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా స్రవంతి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాలలోని సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. దీనికి సంబంధించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసు ను ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించగా ,గురువారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా ఆరోగ్య శ్రీ తరపున డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది హాజరయ్యారు. కార్డియాలజీ నిపుణులు అనివార్య కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి
- ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జగిత్యాల మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల, మెట్ పెల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు మధుసూదన్, శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి తదితరులు పాల్గొన్నారు.

# మాదాసి కురువ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**పేట అధ్యక్షులుగా బండి హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం తిప్పన్న**





**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 16 :**మాదాసి కురువ సంఘం నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షుడు బండి హనుమంతు అదేవిధంగా మక్తల్ తాలూకా అధ్యక్షుడు అంజప్ప గారు ప్రధాన కార్యదర్శి సిద్దు గారు. గౌరవ అధ్యక్షుడు చిన్న వెంకటప్ప ఉపాధ్యక్షుడు మాలె నర్సింలు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కమిటీని ఫుల్ ఫీల్ ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది .జిల్లా అధ్యక్షుడు వెంకటన్న గారు. ప్రధాన కార్యదర్శి గడ్డం తిప్పన్న ఫల్ల ఉపాధ్యక్షుడు ఉ ట్కూర్ ఆశప్ప, గున్నపోల పెద్ద వెంకటప్ప, శరణప్ప మాగనూర్, కోశాధికారి చిత్తనూరు ఆశప్ప గౌరవ అధ్యక్షులు యాంకి రాములు, బంగి బసప్ప సింగారం ప్రచార కార్యదర్శి కున్సిరాములు, రమేష్, కార్యవర్గ సభ్యులు ఓబులాపూర్ బాలప్ప ఉషనప్ప తదితర సంఘ సభ్యులందరికీ జిల్లా మాదాసి కురువ సంఘం పూర్తి బాధ్యతలు తీసుకోవడం జరిగింది అందరి సమక్షంలోనే ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి సభను విజయవంతం చేసినందుకు కమిటీ ఏర్పాటుకు సహకరించినటువంటి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్ :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను చందుర్తి పోలీసులు గురువారం పట్టుకున్నారు. వాటిని అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చందుర్తి ఎస్ఐ జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చందుర్తి మండలం మర్రిగడ్డ నుండి దేవునితండా వైపున ఎస్ఐ జె. రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జోగాపూర్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించారు. ట్రాక్టర్ డ్రైవర్లు అణుగుల దేవరాజ్ మరియు రత్నం సంజీవ్ లకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో, పోలీసులు తక్షణమే ఆ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మట్టి తరలింపుపై తగిన చర్యలు తీసుకునేందుకు వాటిని సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ రమేష్ వెల్లడించారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు..

# జగిత్యాలలో బీసీ నాయకులు రోడ్లపై నిరసన కార్యక్రమం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్-(పూరెళ్ల బాపు) :** ఈరోజు జగిత్యాల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగింది జగిత్యాల పట్టణంలో బీసీ నాయకులు తమకు రావలసిన హక్కులని రావాలని రాష్ట్ర ప్రభుత్వము 42% రిజర్వేషన్లు పాస్ చేసింది కాబట్టి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్లో పొందుపరిచి బిల్లుని ఆమోదించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు మరియు ఈనెల18 తారీకు నాడు రాష్ట్ర బంద్ పిలుపునిచ్చారు ఇట్టి రాష్ట్ర బంద్ పిలుపులు జగిత్యాల పట్టణ వ్యాపారస్తులు మరియు సినిమా థియేటర్లు ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలు మరియు మార్కెట్ తెరవకూడదని బంధు పిలుపుని ప్రజలందరూ విజయవంతం చేయాలని బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులకు అవగాహన




మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హై స్కూల్ నందు గురువారం ట్రాఫిక్ నిబంధనలపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కోరారు. నగరం మండలం ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ డివిజన్ స్థాయి అండర్ -17 బాలికలచెస్ పోటీలలో శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థిని ఏట్రా అమూల్య అండర్- 14 - విభాగంలో శ్రీ భార్గవి హైస్కూల్ కు చెందిన ఎట్ర దేవి శ్రీ జిల్లాస్థాయి కి ఎంపిక కావడం పట్ల ఆమె విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమార్ చేతుల మీదుగా మెడల్స్ ను అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారిని దృశ్యాలు వాళ్ళతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ ప్రిన్సిపాల్ బాపట్ల లక్ష్మి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దివ్య, సునీత,సాహితీ, ప్రసన్నకుమారి,సత్యవతి, రిజ్వానా,ప్రేమావతి, చక్రవర్తి శివప్రసాద్ పి ఈ టి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'సీపీఆర్' పై విద్యార్థులకు అవగాహన

- ప్రథమ చికిత్సలో కీలకం 'సీపీఆర్' పై విద్యార్థులకు అవగాహన..
- చందుర్తి, రుద్రంగి ప్రభుత్వ పాఠశాలల్లో 108 సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ప్రథమ చికిత్సలో అత్యంత కీలకమైన కార్డియో పల్మనరీ రెససిటేషన్ (%జూ=%) విధానంపై చందుర్తి, రుద్రంగి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. 108 అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండెపోటు, ప్రమాదాలు సంభవించినప్పుడు క్షణాల్లో స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు సీపీఆర్ ఎలా ఉపయోగపడుతుందో సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది అయిన ఈఎంటీ (%జుమీ%) వెంకటరమణరెడ్డి, గణేష్, పైలట్ నరేందర్ సీపీఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు చేతల్లో (ప్రాక్టికల్‌గా) చేసి చూపించారు. ఊపిరి, స్పృహ లేని వ్యక్తిని గుర్తించడం, ఛాతీపై ఒత్తిడి ఇవ్వడం, కృత్రిమ శ్వాస అందించడం వంటి మెళకువలను వివరంగా నేర్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా ధైర్యంగా స్పందించి 108 సేవలను వినియోగించుకోవాలో కూడా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఇటువంటి కీలకమైన ప్రథమ చికిత్సా పద్ధతులపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, తోటి వారికి ఆపద సమయంలో సహాయం చేయడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు..

# అంగన్వాడి సెంటర్లలో పోషకాహార మాసోత్సవ వేడుకలు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ( బాపట్ల టౌన్) :** బాపట్ల ప్రాజెక్ట్ పడమర బాపట్ల సెక్టార్ స్టువర్టుపురం నందు సిడిపిఓ లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా గురువారం నాడు జంక్ ఫుడ్ పై అవగాహన కలిగించారు. అలాగే గర్భిణీలకు శ్రీమంతాలు ఎంతో వేడుకగా జరిపారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహారం తీసుకునే ముందు వంట చేసేముందు తప్పక హ్యాండ్ వాష్ చేయాలని లేకపోతే మనకు కనిపించని క్రిముల వలన అనారోగ్యాల బారిన పడతామని సిడిపిఓ వివరించారు. సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ పిల్లలకు సరియైన సమతుల్యమైన ఆహారం అందకపోతే వయసుకు తగిన ఎత్తు బరువు ఉండరని కొంతమందిలో ఒబేసిటీ బారిన పడే అవకాశం కూడా ఉన్నదనీ తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలకి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల్ని క్రమం తప్పకుండా పంపించాలని కేంద్రాలలో ఆటపాటలతో విద్య మరియు అన్ని రకాలైనటువంటి అభివృద్ధిలు పిల్లలలో కలుగుతాయని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి అంగన్వాడీ కార్యకర్తలు శేషు కుమారి, ఫాతిమా, సుధా, ఇందిరా, స్వాతి, నాగలక్ష్మి, పద్మావతి, అంగన్వాడి ఆయాలు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు

# 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతు



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 16:** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'– (బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు కూసుమంచి మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు మల్లేష్ , ఐ వెంకన్న, చాపల సత్యనారాయణలు తెలిపారు.

గురువారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ పంపించినా ఆమోదించకపోవడం వల్లే ఆగిపోయా యన్నారు. రిజర్వేషన్లు బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు అవసరమైతే రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితిలోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, బిజెపి మోడీ ని ఒప్పించి పార్లమెంటు లో బిల్లు పెట్టి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీయూసీఐ నాయకులు నామాల ఆజాద్, సీపీఐ నాయకులు మట్టే లింగయ్య తదుతరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఆధార్ కార్డుల నమోదు ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలలో ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు తక్షణమే చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. తల్లి బిడ్డకు జన్మనివ్వగానే వైద్యశాలలోనే ఆధార్ నమోదు చేయాలన్నారు. ఏదైనా కారణం చేత నమోదు కాలేకపోతే అంగన్వాడి కేంద్రం పరిధిలోనే ఆధార్ నమోదు తప్పనిసరిగా జరగాలన్నారు. ఐదు నుంచి ఏడు సంవత్సరాల లోపు బాలలకు బయోమెట్రిక్ నవీకరణ విధిగా నిర్వహించాలన్నారు. లేకుంటే ఆధార్ కార్డులు రద్దయే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతి య–ువకుల ఆధార్ కార్డులలో బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరిగా చేపించాలన్నారు. లేకుంటే వారికి ఆధార్ కార్డులు రద్దు కానున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 21,671 ఐదు నుంచి ఏడేళ్లలోపు బాలలు ఆధార్ కార్డులు నవీకరణ పెండింగ్ లో ఉందన్నారు. అలాగే 14,536 మంది 15 నుంచి 17 సంవత్సరాల లోపు యువతీ య–ువకుల ఆధార్ నవీకరణ పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. చిన్నారుల వయస్సు ఎదిగే కొద్దీ చేతి వేలిముద్రలు మారుతున్న నేపథ్యంలో ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియను తప్పనిసరిగా చేసిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి తక్షణమే ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఆధార్ నవీకరణ కొరకు ఈనెల 23వ తేదీ నుంచి అన్ని పాఠశాలల్లో ఆధార్ నవీకరణ ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 110 ఆధార్ నమోదు కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం 80 కేంద్రాలు పని చేయడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలలో బదిలీల ప్రక్రియ నేపథ్యంలో ఏర్పడిన సాంకేతిక సమస్యల ద్వారా 30 కేంద్రాలు పనిచేయడం లేదని ఆధార్ కార్డుల రీజినల్ మేనేజర్ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రతి మండలంలో ఆధార్ కార్డుల నమోదు కేంద్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. త్వరలోనే మిగిలిన కేంద్రాలు ప్రారంభించాలని కలెక్టర్ చెప్పారు. ఐదు నుంచి ఏడు సంవత్సరాలలోపు బాలల బయోమెట్రిక్ నవీకరణ, 15 నుంచి 17 సంవత్సరాలలోపు యువతీ యువకుల ఆధార్ నవీకరణ ప్రక్రియకు ఎలాంటి రుసుము లేదన్నారు. ఆ రెండు వయస్సుల వారి నవీకరణ ప్రక్రియకు ఉచిత సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డిపిఓ ప్రభాకర్ రావు, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ బాబు, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ వందనం, తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి మనోధైర్యమే నిజమైన మందు




- రైతుల ఆత్మబంధువు పులిరాజు
- ప్రముఖ మానసిక నిపుణులు వీరేందర్
- వేలూరు ఆత్మహత్యల గోస పుస్తక ఆవిష్కరణ

**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 16 :** ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, ప్రతి మనిషికి మనోధర్యమే నిజమైన మందు లాంటిదని, ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని ప్రముఖ మానసిక నిపుణులు వీరేందర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రైతు నేస్తం అవార్డు గ్రహీత, రచయిత పులి రాజు రచించిన వేలూరు ఆత్మహత్యల గోస పుస్తకాన్ని గురువారం గజ్వేల్ పట్టణంలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆయన మాట్లాడుతూ చాలామంది రైతులు, ఇతరులు సమస్యలతో సతమతమవుతూ మనోధైర్యం కోల్పోయి చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషికి ఆర్థిక సమస్యలు తోపాటు, వ్యక్తిగత సమస్యలు కూడా ఉంటాయన్నారు. ప్రతి మనిషి ఆలోచన విధానం మారినప్పుడు ఆత్మహత్యలు తగ్గుతాయని వివరించారు. ఆర్థిక సమస్యలు వచ్చాయని కృంగి పోకుండా ఆర్థిక వనరులు సృష్టించుకోవాల్సిన బాధ్యత ప్రతి మనిషి పై ఉందన్నారు. ఒక కుటుంబంలో ఆత్మహత్య చేసుకుంటే ఆ ప్రభావం పక్కన కుటుంబాలపై పడుతుందని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధ గ్రూప్ కెప్టెన్, కల్నల్ జీ జే రావు మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యల నివారణకు తమవంతుగా ప్రపంచ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 10 సినిమా తీశానని గుర్తు చేశారు. ఈ సినిమాను ప్రతి ఒక్కరు చూసినట్లయితే రైతు ఆత్మహత్యలు అరికట్టవచ్చని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఈ సినిమాను ప్రతి రైతుకు చూపెడతానని హామీ ఇచ్చారు. సమస్యలు వచ్చినప్పుడు ఒంటరిగా ఆలోచించవద్దని తమ సమస్యను స్నేహితులు, కుటుంబ సభ్యులకు బంధువులకు వివరించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్న కుటుంబ సభ్యులు వారి దీనస్థితిని సభలో వివరించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పెద్దిరాజు టిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రామచంద్రం గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నిర్వాహకులు మల్లికార్జున్, డి కృష్ణ, చిన్ని కృష్ణ, కళాధర్, పరుశురాం, స్వామి నరసింహులు గౌడ్ తదితరులున్నారు

# పెన్షనర్ల బకాయిలు చెల్లింపునకు రాజీలేని పోరాటం

## టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో టి. పి. సి. ఏ. జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొని పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు, అధికారులకు సభ్యత్వం ఇస్తూ వారిని సన్మానించారు. పెన్షనర్స్ వాయిస్ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల పెన్షనరీ ప్రయోజనాల బకాయిలు అందక పెన్షనర్లు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరీశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల ముల ప్రకాష్ రావు, ఎం. డీ. యా కూబ్, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాధర్, విఠల్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం. డీ. యా కూబ్,మెట్ పల్లి అధ్యక్షులు మురళి, రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, మధు సూదన్ రావు, వీరారెడ్డి, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు మేకల చిన్న పల్లి భావన



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల చిన్న పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని భావన ఎంపిక అయింది గురువారం పలమనేరులో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్ చెట్టులో ఆడి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది ఈ మేరకు చిత్తూరు జిల్లా సాయి జట్టుకు భావన ఎంపిక అయింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి భావనను ప్రశంసలతో ముంచెత్తారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగమణి కృష్ణ కృషిని కొనియాడారు

# షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి విశేషాలు అలంకరణ గావించారు కాకడ హారతి స్వామి వారి భజనలు వంటివి ఘనంగా జరిగాయి బాబా నామస్మరణంతో ఆలయం మారుమోగింది విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు

# పోషకాహారంపై అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి :** పోషణ మాసం సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఐలాపూర్ రైతు వేదిక ప్రాంగణంలో అనుబంధ పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత,జంక్ ఫుడ్, ప్లాస్టిక్ పై అవగాహన కలిగించి,సామాజిక వేడుక లలో భాగం గా అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, cdpo మణమ్మ, మెడికల్ ఆఫీసర్ సమీనా, icds సూపర్ వైజర్ రాధిక, హెల్త్ సూపర్ వైజర్ జస్సి, ANM కవిత రాణి,,EO నవీన్, జిల్లా స్థాయి సఖి టీం మహిళా సాధికారత టీంలు పాల్గొన్నారు

# విద్యార్థికి అండగా ఎన్ఆర్ఐ కాలేజి సిబ్బంది విద్యార్థులు



- ప్రమాదంలో గాయపడిన విద్యార్థికి 1 లక్ష 3 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత
- అందజేస్తున్న ఎన్ఆర్ఐ కాలేజి సిబ్బంది

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** గతంలో ఎప్పుడు వినని విధంగా కొత్త అధ్యయనానికి నాంది పలికింది బాపట్ల ఎన్నారై కాలేజ్,తమ కాలేజీ విద్యార్థి ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే మాకెందుకు అని ఊరుకోకుండా తోటి విద్యార్థులు కాలేజీ సిబ్బంది అంతా కలిసి లక్ష రూపాయలు కలెక్ట్ చేసి గాయపడిన విద్యార్థి తల్లికి అందజేసి ఒక కొత్త అధ్యయానికి నాంది పలికారు. ఈ సందర్భంగా బుధవారం బాపట్ల ఎన్ఆర్ఐ కాలేజీ ప్రిన్సిపల్ ఎస్.ఎస్.ఎన్.వి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు గుంటూరు ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న ఎన్ఆర్ఐ కాలేజీ ఇంటర్మీడియట్ ఫస్టియర్ బి వన్ సెక్షన్ విద్యార్థి గౌతమ్ కృష్ణను పరామర్శించి విద్యార్థి తల్లికి ఒక లక్షల మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ గౌతమ్ మంచిగా కోలుకుని త్వరగా కళాశాలకు రావాలని తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నామని అన్నారు, ఈ మంచి పనికి సహకరించిన విద్యార్థులకు కళాశాల సిబ్బందికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర డిజిపి ను కలిసిన జువ్వాడి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ ( గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డినీ డిజిపి కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి, శాలువాతో సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. అనంతరం తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్ అధికారిగా నూతనంగా నియమితులైన విజయ్ కుమార్ ని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి, శాలువాతో సన్మానించారు.

# సబ్బండ వర్గాలు బీసీ బంద్ కి మద్దతు ఇవ్వాలి

**బీసీ జేఏసీ చైర్మన్ రూపునార్ రమేష్**



**నేటి సాక్షి, ఆసిఫాబాద్ :** జిల్లాలోని సబ్బండ వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు అన్ని కులాలు ఈనెల 18న నిర్వహించే బందుకు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రూపున రమేష్ అన్నారు జిల్లా కేంద్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు ప్రజా ప్రతినిధులకు వివిధ కుల సంఘాల నాయకులను కలసి మద్దతు కోరారు వారందరూ కూడా సానుకూలంగా స్పందించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు

# బీసీ రిజర్వేషన్ బంద్‌కు ఏఐవైఎఫ్ మద్దతు

**బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోరిన ఏఐవైఎఫ్**



**నేటి సాక్షి, బెజ్జంకి :** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా మండల వ్యాప్తంగా పాల్గొంటామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే రిజర్వేషన్లు నిలిచిపోయేలా చేసిందని విమర్శించారు. బీసీల హక్కుల కోసం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో AIYF నాయకులు రొడ్డ చరణ్,అంతటి రాకేష్,సంగెం కృష్ణ,కల్లూరి శ్రీనివాస,బండిపెల్లి మల్లయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు బి.ఆర్.ఎస్ పార్టీ పూర్తి మద్దతు

- 18 వ తేది బీసీ సంఘాల రాష్ట్ర బంద్ కు బి.ఆర్.ఎస్ పార్టీ పూర్తి మద్దతూ



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతూ తెలంగాణ బీసి బిడ్డలను కాంగ్రెస్ ప్రభుత్వం మ్మెసం చేసిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం హైదరాబాదు తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ. నాడు అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న కాంగ్రెస్, నేడు నమ్మించి మోసం చేసిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై 22 నెలలుగా మసిబూసిమారేడు కాయ చేసి నిండా ముంచిందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా సుప్రీంకోర్టు పరిమితి ఉందని, కేంద్రం వద్ద బిల్లు క్లియర్ కాదని తెలసి 42 శాతం బీసీ బిల్లు పేరుతో రెవంత్ ప్రభుత్వం డ్రామాలాడిందని, రాజ్యాంగ సవరణ లేకుండా అసెంబ్లీ తీర్మానబంతో కోటారాదని విపక్షాలు విద్యావంతులు చెప్పిన వినకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా తెచ్చి చివరకు కోర్టు ముందు చేతులెత్తేసిందన్నారు. బీసీ సంఘాలు 18 వ తేదిన తలపేట్టినా తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీ.ఆర్.ఎస్ పార్టీ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా పార్టీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బంద్ పాల్గోనాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, మేడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



- కాంగ్రెస్ నాటకాలతో బీసీలను మోసం చేస్తోందని మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి విమర్శ

**నేటి సాక్షి, బెజ్జంకి:** బీసీ రిజర్వేషన్‌ల బంద్‌కు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ఇస్తుందని మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు, యు-ంవకులు ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నారని గ్రహించిందుకే కాంగ్రెస్ సర్కారు బీసీ కోటా అంశాన్ని తెరపైకి తెచ్చి పూటకో నాటకమాడుతోందని విమర్శిం చారు. పార్లమెంట్‌లో పోరాటం చేయకుండా జంతర్ మంతర్ వద్ద ధర్నా పేరిట కాంగ్రెస్ డ్రామా చేసిందని, రిజర్వేషన్లు సాధ్యం కాదనే ధర్నాకు రాహుల్ గాంధీ కూడా హాజరుకాలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చెల్లని జీవో ఇచ్చి బీసీలను మోసం చేశారని, కేసీఆర్ హయాంలోనే బీసీలకు మేలు జరిగిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు సాధ్యమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, బీసీ సంఘాల శనివారం బంద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలని పాకాల మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే క్యాబినెట్‌లోని మూడు ఖాళీలను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ కూటమి లక్ష్యం

- రాష్ట్ర ప్రగతే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయం
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**నేటి సాక్షి తిరుపతి బాదూరు బాల పూతలపట్టు :** చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎల్పిజి గ్యాస్ సేవలను వేగవంతం చేయడంతో పాటు గ్యాస్ సిలిండర్లను సకాలంలో ప్రజలకు చేరువ చేసేందుకు చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలంలో 200 కోట్లతో ఇండియన్ ఆయిల్ ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అదే సమయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలు అందిస్తుండగా.., రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో 200కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంట్ ను కర్నూలు నుంచి దేశ ప్రధాని నరేంద్ర మోడీ.., గవర్నర్ అబ్దుల్ నజీర్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో కలిసి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అదేవిధంగా పూతలపట్టు మండలం, ఎర్ర చెరువు పల్లెలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎల్ పి జి బాట్లింగ్ ప్లాంట్ కూడా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ , ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్ .. ఫిజికల్ గా ప్రారంభించారు. అంతేకాకుండా ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్ పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఉన్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బాట్లింగ్ ప్లాంట్ సేవలను ప్రజలకు చేరువచేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నెరవేర్చాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్లాంట్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ మీడియాతో మాట్లాడారు. 200 కోట్ల రూపాయలతో విలువైన అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ 60 వేల మెట్రిక్ టన్నుల బాట్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో నాలుగు జిల్లాలు, తమిళనాడులో రెండు జిల్లాలు మరియు కర్ణాటకలో ఒక జిల్లాతో విస్తరించి ఉందని ఎంపీ తెలియజేశారు. 80 మంది పంపిణీ దారులు కలిగి ఉన్న ఈ ప్లాంట్..,7.2 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలు అందించగలరని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ రామారావు ,చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, సీనియర్ ఇండియన్ ఆయిల్ అధికారులు, ఎల్పీజీ పంపిణీదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు ఆదర్శ విద్యార్థులు



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 16 :** ఈనెల 13వ తేదీన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లోని మైత్రి క్రికెట్ క్లబ్ మైదానంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ పోటీలో సిద్దిపేట జిల్లా తరపున జగదేవపూర్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఆర్.చందన,ఎం.డి జినథ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్లీవరాజ్ తెలిపారు. విద్యార్థులు ఆటలాడడం వల్ల శారీరక, మానసికంగా దృఢంగా అవుతారని ,గెలుపోటములను సహజంగా తీసుకునే తత్వం పెరుగుతుందని తెలిపినారు. అలాగే రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శన కబడ్డీలో చూపించి జాతీయస్థాయికి ఎంపిక అయ్యేవిధంగా శిక్షణ ఇవ్వాలని పీడీ అనంతరాములు చారికి సూచించారు. ఈ నెల 14 తేదీన సిద్దిపేట జిల్లాలోని ప్రజ్ఞాపూర్ బాయ్స్ హైస్కూల్ లో బాలికల అండర్ 17 వాలీబాల్ ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ పోటీలు నిర్వహించగా సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ క్రీడలలో జగదేపూర్ ఆదర్శ పాఠశాల కు చెందిన 9వ తరగతి ఏ.అనూష,ఆర్.సిరి ఇద్దరు విద్యార్థినిలు పాల్గొని మెడల్స్ అందుకున్నారని తెలిపారు.ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల బృందం పిడి అనంతరాములు చారిని మరియు విద్యార్థులను అభినందించారు.

# బీసీల బంద్ విజయవంతం చేయండి



- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్.**

**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు లో స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18 న నిర్వహించే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. స్థానిక పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వెంకన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, కోర్ట్ లలో క్లియర్ చేసిన తర్వాతనే నిర్వహించాలి అని, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక, కులగణన లెక్క తీసిన తర్వాత మా జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నారు అని అన్నారు. మేము ఏమైనా ఎమ్మెల్యే, ఎంపీ మంత్రి పదవి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులు, అడుగుతున్నామా అని, కేవలం సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్ లు మాకు ఇస్తుంటే ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి మా నోటీకాడి ముద్దను లాగివేస్తున్నారు అని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇస్తే మేమేమైన అడ్డుపడ్డమా అని ప్రశ్నించారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో మారిజర్వేషన్ల జోలికి ఎవ్వరు రావొద్దని,42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 18 న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో అందరూ పాల్గొని, ఈ బంద్ కి విద్య సంస్థలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆర్టీసీ, సకల జనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐతగొని జనార్దన్, జాతీయ నాయకులు సిరికొండ శ్రీనివాస్, మేకల లక్ష్మయ్య, సత్యనారాయణ యాదవ్, కాశయ్య గౌడ్, నాగేశ్వరరావు, కృష్ణ యాదవ్, రమేష్ గౌడ్,రవీందర్ మాదిగ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

- **గైహాజరైన ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** విధులకు గైర్హాజరయ్యే, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం సూర్యాపేట జిల్లా, మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ డి. సత్యనారాయణ, ఎంపీఎస్ ఓ సంపత్,జూనియర్ అసిస్టెంట్ సునీల్ గవాస్కర్ ,రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు విధులకు రిపోర్ట్ చేయలేదు. కార్యాలయ సమయం ఉదయం 10.30 దాటినప్పటికీ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గైర్హాజరైన వారందరినీ విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాక ఈ అంశం పై తహసీల్దార్ సరితను వివరణ కోరారు.జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా, మొత్తం కార్యాలయంలో 18 మంది ఉ ద్యోగులకు గాను నలుగురు ఉపనియామకంపై ఇతర కార్యాలయాలలో పని చేస్తుండగా, ఇద్దరు ఆకస్మిక సెలవులపై ఉన్నారు. మరొక ఉద్యోగి సర్వే విధులకు వెళ్లారు.డిప్యూటీ తహసిల్దార్, ఎంపీ ఎస్ఓఎస్, రికార్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కాలేదు.తక్కినవారు హాజరయ్యారు.సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ఒకవేళ విధులకు గైర్హాజరైనా ఆలస్యంగా వచ్చిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# మెట్ల చిట్టాపూర్'లో వివాహిత అనుమానాస్పద మృతి

- **చంపిండ్రా.? చనిపోయిందా.!?**
- **ఏడాది కిందటే 'లవ్ మ్యారేజ్'**
- **చేసుకున్నోడే కడతేర్చాడని మృతురాలి తల్లి ఫిర్యాదు**

**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** ఏడాది కిందటే వారు పెద్దలనెదిరించి..పెళ్లి చేసుకున్నారు.! ఒకే ఊరువారైనప్పటికీ వారిప్రేమని అంగీకరించకుండా అడ్డుకున్నారు.! ఐనా వారు ఊళ్లోనే పెళ్లి చేసుకుని కాపురం పెట్టారు.అదేంటో.? అనూహ్యంగా 'ఆ వివాహిత - అనుమానాస్పదం'గా మృతి చెందడంతో మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో కలకలం రేపింది.

### ఉరి వేసుకుని యువ వివాహిత ఆత్మహతయ

కుటుంబ కలహాలు, వేధింపులు కారణమై యువతి ప్రాణం తీసుకుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై మెట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### ప్రేమించి వివాహం - ఏడాదిలోనే దురదృష్టం

మెట్ల చిట్టాపూర్‌కు చెందిన ఎర్ర మాధురి అలియాస్ ఎక్కాల్ దేవి మాధురి (22) అదే గ్రామానికి చెందిన ఎక్కాల్ దేవి రవి (23)తో గత సంవత్సరం ప్రేమించి వివాహం చేసుకుంది. వివాహం ప్రారంభంలో సఖ్యతగా సాగినా, కొద్దిరోజులకే మాధురి తన భర్త రవి, అత్త సత్తమ్మ, మామ రాజం, ఆడబిడ్డ రవళి చేత వేధింపులకు గురైందని మృతురాలి తల్లి లావణ్య పేర్కొంటున్నారు.

రాత్రి పది గంటల తర్వాత ఘటన

ఈ నేపథ్యంలో అక్టోబర్ 15 రాత్రి 10 గంటల తర్వాత మాధురి ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి చెందినట్లు గ్రామ-స్థులు గుర్తించారు. వెంటనే సమాచారమందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

### తల్లి ఫిర్యాదుపై కేసు నమోదు

మృతురాలి తల్లి ఎర్ర లావణ్య మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.'నా కుమార్తెను భర్త రవి, మామ రాజం, అత్త సత్తమ్మ, ఆడబిడ్డ రవళి వేధింపులు చేసి మానసికంగా కృంగదీశారు. అందుకే మాధురి ప్రాణాలు తీసుకుంద'ని ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే తన కూతురు మాధురిని భర్త వారినే ఉరివేసి చంపాడని మృతురాలి తల్లి లావణ్య ఆరోపిస్తున్నారు.గత కొద్దిరోజులుగా తన కూతురు మాధురిని కొడుతున్నాడని..ఓసారి చేయి కూడా కత్తితో కట్ చేశాడని తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహం బంధువులకు అప్పగించారు.సరైన మరణ కారణం తెలుసుకోవడానికి మెట్‌పల్లి తహసీల్దార్ సమక్షంలో శవ పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వైద్యుల బృందంతో పోస్టుమార్టం నిర్వహించారు. దాని అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

### దర్యాప్తు కొనసాగుతుంది



మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. పోస్టుమార్టం రిపోర్టు అందిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్ హెచ్ఓ రాజు నాయక్ పేర్కొన్నారు.కాగా..మాధురి మృతితో మెట్ల చిట్టాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. యువతి తల్లిదండ్రులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. గ్రామస్థులు ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్‌లు 42% అమలు చేసిన తర్వాతే ఎన్నికలు

### ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేయరాదని డిమాండ్ బొనగం రాజేశం గౌడ్



**నేటి సాక్షి, బెజ్జంకి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను చట్టబద్ధం చేసిన తర్వాతే ఎన్నికలు జరగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొనగం రాజేశం గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బెజ్జంకి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని కోరారు. అగ్రవర్ణాలకు ఎటువంటి అన్యాయం జరగకపోయినా, వారు కోర్టుల్లో తిరుగుతూ బీసీల హక్కులను హరించేందుకు ప్రయత్నించడం విచారకరమని విమర్శించారు రాబోయే రోజుల్లో బీసీ సమాజం మొత్తం ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను కాపాడుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 18న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, మండలంలోని బీసీ కుల సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులు మరియు ప్రజలందరూ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవతకలు

### మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవతకలు జరిగాయని నిరసిస్తూ టి. జీవన్‌రెడ్డి మాజీ మంత్రి జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆందోళనకు దిగారు. జీవన్‌రెడ్డి ఆందోళనకు వస్తున్నారని సమాచారంతో మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసుకుని లోపల విధులు నిర్వహించారని తెలిపారు.కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

# ఐపీఎస్ ఆఫీసర్ పూరన్ కుమార్ కు నివాళులు

### నివాళులుఅర్పించిన మాజీ కౌన్సిలర్ భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** నల్గొండ జిల్లా వాస్తవ్యులు, హర్యానా క్యాడర్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రస్తుతం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతల్ని నిర్వహిస్తున్న పూరణ్ కుమార్ అక్టోబర్ 7—2025న తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు పై అధికారుల మానసిక వేధింపులు, కుల వివక్షనే కారణమని ఆయన ఒక సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు, తెలంగాణకు చెందిన ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవటం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించినట్లు భారత్ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు,సింగం గంగాధర్,చిట్ల గంగాధర్,కొత్తకొండ బాలన్న,వేముల దేవ రాజం,బొందుకూరి శ్రీనివాస్,బండారి మల్లికార్జున్,నరేందుల శ్రీనివాస్,బాసెట్టి ప్రభాకర్,ఆర్ఎస్ఎస్ వీరన్న,దొనఖండ్ల రాజేశ్వరరావు,ఎడ్మల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న బిజెపి నాయకులు



నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కొంపల్లి ఎన్.సి.ఎల్ కాలనీ పరిధిలో జగన్ గౌడ్ కుమార్తె గృహప్రవేశంలో పాల్గొన్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో డాక్టర్ బద్రీనాథ్, దాస్ గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు

# పత్తి రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లు

## సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్

నేటి సాక్షి, బెజ్జంకి: అకాల వర్షం లో సతమాతమవుతున్న పత్తి రైతును మిల్లర్లు ఇదే అదునుగా భావించి దోపిడీకి తెర లేపారు ఈ వానాకాల సీజన్లో అకాల వర్షం వల్ల పత్తి పంట పూర్తిగా నష్టపోవడం జరిగిందనీ సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ తెలిపారు.పత్తిని వేరుకొని మిల్లర్ల దగ్గరకి అమ్మడానికి వెళ్తే క్వింటాలుకు 4500 కాయ ఉంది తేమ పేరుతో బెజ్జంకి మండల పరిధి లో మిల్లు యాజమాన్యం రైతు లను నిలువ దోపిడీ చేస్తున్నారు,ప్రభుత్వం మద్దత్తు ధర 8000 ఉండగా పూర్తిగా CCI నిబంధనలు పట్టించికోకుండా రైతు లను దోపిడీ చేస్తున్న మిల్లు యాజమాన్యం పై చర్యలు తీసుకొవాలిని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# గల్లంతైన యువకుని శవం లభ్యం...





నేటి సాక్షి ( భూమయ్య మెదక్ జిల్లా.కొల్చారం : గత మూడు రోజుల క్రితం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శివారులోని ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం లభించింది. మూడు రోజుల క్రితం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన సురేష్ (23) ఘనపూర్ ప్రాజెక్టు దిగువ భాగంలో చేపల వేటకు వెళ్లి కాలుజారి మంజీరా నదిలో పడి గల్లంతయ్యాడు. గత మూడు రోజుల నుంచి సురేష్ మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం ప్రాజెక్టు దిగువ భాగంలోని తుమ్మల బొడ్డే ప్రాంతంలో సురేష్ మృతదేహం లభించింది. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# ఆర్టీసీ డిపోలో సీపీఆర్ పై అవగాహన



నేటిసాక్షి, మిర్యాలగూడ : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో జీవీకే ఎంఆర్ఐ 108 ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ ఉద్యోగులకు సీపీఆర్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇటీవల గుండెపోటు మరణాలు అధికమవుతున్న నేపథ్యంలో ప్రధమ చికిత్సగా స్పృహ కోల్పోయిన వ్యక్తికి, ఏ విధంగా సిపిఆర్ చెయ్యాలి అనేది ఉద్యోగులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 డిస్టిక్ మేనేజర్ షేక్ సలీం, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ మధు, డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు అపరిచితుల మాటలు నమ్మవద్దు

- విద్యార్థినులు అపరిచితుల మాటలు నమ్మవద్దు షీటీమ్ అవగాహన
- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మహిళల భద్రత మా బాధ్యత అని పోలీసుల సూచన




నేటి సాక్షి, బెజ్జంకి: బెజ్జంకి మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ విద్యార్థినులకు మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు. షీటీమ్, పోలీసు విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎస్ఐ ఒదయ్య, షీటీమ్ సభ్యులు కిషన్,ఏఎస్ఐలు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, అవసరమైనప్పుడు మాత్రమే మొబైల్ వాడాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు.డ్రగ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని విద్యార్థినులకు సూచించారు. మహిళలపై వేధింపులు జరిగితే వెంటనే డయల్ 100 లేదా షీటీమ్ నెంబర్ 8712667434 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో స్కూల్ స్పెషల్ ఆఫీసర్ శ్వేత, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ ఆరోగ్యానికి హానికరం



- చిరుధాన్యాలు, పప్పు దినుసులు తీసుకోవాలి
- అర్బన్ సిడిపిఓ మమత

నేటిసాక్షి, మిర్యాలగూడ : బాలికలు జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ లకు దూరంగా ఉండాలని అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాలల్లో భాగంగా అర్బన్ సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో, గురువారం గాంధీ నగర్ సెక్టార్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో షెడ్యూల్ లో భాగంగా "పోషణ మాసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ, బాలికలకు పౌష్టికాహారం తీసుకోవాలని, మరియు జంక్ ఫుడ్ తీసుకోవడం వలన, కూల్ డ్రింక్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలను గురించి వివరించారు. పౌష్టిక అనుబంధ ఆహారం పైన మరియు వ్యక్తిగత పరిశుభ్రత మరియు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రకృతి సిద్ధంగా దొరికే అటువంటి ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని, ప్రతి ఇంట్లో పెరటి తోటను పెంచుకోవాలని, సేంద్రీయ ఎరువులతో కూడిన పంటలు పండించుకొని ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని,ఆహారం తీసుకునే ముందు తీసుకున్న తర్వాత ఎలాంటి పద్ధతులను పాటించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. చిరుదాన్యాలను మరియు పౌష్టికాహార వంటలను వారి ముందు ప్రదర్శించి, పోషకాహార ప్రాముఖ్యతను, ప్రస్తుత కాలంలో అధికంగా డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధులు పెరుగుతున్న కారణంగా సరియైన పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీజనల్ పండ్లు మరియు ఆకుకూరలు, చిరుధాన్యలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని వివరించారు. పౌష్టికాహారంతో పాటు పిల్లలకు శారీరక వ్యాయామం, కూడా చాలా ముఖ్యమని, పౌష్టిక విలువలు కలిగిన ఆహార వంటకాలను ప్రదర్శించి వివరించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ విజయకుమారి విద్యార్థినులు తగు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలకు పౌష్టికాహారం పైన వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బాలికలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం, మొహ్మద్,స్కూల్ ప్రిన్సిపాల్ విజయకుమారి, మరియు పాఠశాల టీచర్స్, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు కొరకు జరిగే బంద్ ను జయప్రదం చెయ్యండి




## బీసీ సంఘాల నాయకుల పిలుపు

నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 : ఈ నెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన 18 జరిగే రాష్ట్రవ్యాప్త బంధు పిలుపు మేరకు నేడు జగద్గిరిగుట్ట కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సన్నాక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షత వహించగా బీసీ సంఘాల నాయకులు పాల్గొని బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని ఈ నెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రాంతంలో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను, స్థానిక వ్యాపారవేత్తలను కోరడం జరిగింది. అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని కావున గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధనం జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని కావున ఈ బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఉమా మహేష్, జిల్లా నాయకులు స్వామి, శ్రీనివాస్, బీసీ నాయకులు సాయికుమార్ పంతుల, నందగిరి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రాష్ట్ర నాయకురాలు రజిత పటేల్, సదానంద్, జానకిరామ్, వేణుగోపాల్, యాదవ సంఘం అధ్యక్షుడు గండి రాజు యాదవ్, శ్రీనివాస్ చారి, కృష్ణ,రజక సంఘం నాయకుడు నరసింహులు, దళిత సంఘం నాయకులు కొమ్ము వెంకటేష్, దొరవి బాబు, ఏఐటీయూసీ నాయకులు హరినాథ్ రావు, సుంకి రెడ్డి, జంబు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ముల మధ్య గొడవ-ఒకరి ప్రాణం తీసింది







నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 16 :అన్నదమ్ముల మధ్య గొడవ ఒకరి ప్రాణం తీసిన సంఘటన కొండాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై వి.గోవర్ధన్ తెలిపిన వివరాలు ప్రకారం నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన మేరగుత్తి మల్లయ్య- సమ్మక్క దంపతులకు ఇద్దరు కుమారులు రమేష్,సురేష్ ఇద్దరూ అన్నదమ్ములు బుధవారం రాత్రి 08:00 గంటల సమయంలో మేరగుత్తి రమేష్ తన తల్లి సమ్మక్కతో ఇంటి జాగా పంచిఇవ్వమని తల్లితో గొడవ పడుతుండగా. అదే సమయంలో రమేష్ తమ్ముడు అయినా మేరగుత్తి సురేష్ అమ్మతో ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ,నేను నీకు ఇచ్చిన 10000 సరిపోవా ఎందుకు అమ్మను ఇబ్బంది పెడుతున్నావు అంటూ. ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని నీకెందుకు ఇంటి జాగా పంచివాలంటూ అన్నతో గొడవ పడుతు అదే సమయంలో సురేష్ కోపంతో ఉద్దేశపూర్వకంగా ఇంట్లో ఉన్న కత్తితో తన అన్నయ్య రమేష్ పొట్టలో, వీపులో పొడవగా అదే సమయంలో అక్కడున్న రమేష్ భార్య స్వరూప ఆపగ ఆమెను కత్తితో ఛాతీ భాగం లో పొడవగా ఆమెకు తీవ్ర గాయాలు కాగా రమేష్ తో పాటు ఆమెను అతని తల్లి సమ్మక్కను 108 అంబులెన్స్ లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు రాత్రి సుమారు 10:20 గంటల సమయంలో స్వరూప వయసు( 35)మరణించింది. రమేష్ ప్రస్తుతం ఎంజీఎం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంలో స్వరూప కొడుకు అయిన శివకుమార్ దరఖాస్తు ఇవ్వగా మేరగుత్తి సురేష్ పై ఎఫైర్ నమోదు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామంటూ ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
17 అక్టోబర్ 2025


# ఏఐసీసీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశం



- కుత్బుల్లాపూర్‌లో ఏఐసీసీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశం ఘనంగా నిర్వహణ

**నేటి సాక్షి, కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 :** ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ మరియు టీపీసీసీ అబ్జర్వర్ సింగాపురం ఇందిరా ముఖ్య అతిథులుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖరిగే మరియు కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల మనోభావాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక చెయ్యడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అని తెలిపారు. అదే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి,అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** "సంగతన్ సృజన అభియాన్" కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఏఐసిసి పరిశీలకులు బిస్వరంజన్ మోహంటి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష పదవికి, నూతన అధ్యక్షుని ఎన్నికకై నాయకుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి పోటీదారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఏఆర్ సి గార్డెన్ లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయులు, మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ సంతాపసభ లో కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం గంధం రామకృష్ణ చేసిన కృషిని గురించి వివరించారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, గ్రామ శాఖ, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూ ఐ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 :** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్యులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హాస్పిటల్ ప్రారంభించబడిందని సబితా తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి పెద్దరామయ్య. కందుకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ గంగపురం లక్ష్మీ నరసింహ రెడ్డి దేవర్శెట్టి చంద్రశేఖర్ సురసాన్ని రాజశేఖర్ రెడ్డి మేఘనాథ్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్ గుయ్యాని సామయ్య యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్ దీక్షిత్ రెడ్డి సామ మహేందర్ రెడ్డి మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ లిసామ ప్రకాష్ రెడ్డి పొట్టి ఆనంద్ లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచులు కాసుల రామకృష్ణారెడ్డి. బ్రాహ్మణ పెల్లి జ్యోతి చంద్రశేఖర్. కాకి ఇందిరా దశరథ ముదిరాజ్ శ్రీహరి ముదిరాజ్. పరం జ్యోతి. దేరంగుల జంగయ్య. మాజీ ఎంపీటీసీలు కాకి రాములు ముదిరాజ్. గుండాల సురేష్. పాపగండ్ల వెంకటేష్. కుమ్మరి నరేష్. గోరింకల రామకృష్ణ. కాకి రవీందర్. నల్లి శ్రీధర్. జక్కుల నరసింహ పాల్గొన్నారు..

# కాంగ్రెస్ సంఘటన్ సృజన అభియాన్ సమావేశం






- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్యక్షతన సమావేశం
- హాజరైన ఏఐసిసి అబ్జర్వర్లు

**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 16 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం (దేవరకద్ర, కౌకుంట్ల, చిన్న చింతకుంట మండలాల సమన్వయ కమిటీ సమావేశం) నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణ స్వామి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి మరియు టీపీసీసీ అబ్జర్వర్లు ఉజ్మా షాకిర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి రావడం జరిగిందన్నారు. నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు. మెజార్టీ అభిప్రాయం మేరకు,అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ... డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎమ్మెల్యే జియంఆర్ అప్లికేషన్ అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఏకగ్రీవంగా ముక్తకంఠంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15:** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలోని మండల మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిజిటల్ క్లాస్‌రూమ్‌లను పరిశీలించి, బోధనా విధానాన్ని సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆనాడు కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి వలననే ఈ పాఠశాలలు నేడు మంచి స్థాయిలో నిలిచాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను పూర్తిగా విస్మరించింది. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది,అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**నేటి సాక్షి వెల్గటూం, :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామానికి చెందిన తనుగుల శివకుమార్ తండ్రి మొండయ్య వయస్సు 33 సంవత్సరాలు అను ఆతడు గత నాలుగు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశంకు వెళ్ళిండు అక్కడ సంవత్సరం తర్వాత అనారోగ్య కారణంగా మనస్థిమితం కోల్పోగా అక్కడి వారి సహాయంతో సొంత గ్రామానికి వచ్చిండు గ్రామానికి వచ్చినంక కూడా అదే విధంగా మతిస్థిమితం కోల్పోగా హాసుపత్రిలో చికిత్స చేయించిన కూడా మంచిగా కాలేదు ప్రస్తుతం మందులు వాడుతున్నాడు గురువారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయం లో మధ్యాహ్నం జీవితంపై విరక్తి చెంది ఇంట్లో స్లాబు కు ఉన్న ఫ్యాను ఉక్కుకు నైలాన్ త్రాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని తల్లి తనుగుల వీరమ్మ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

# ఎమ్మెల్యే కు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 16 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్న చింతకుంట మండలం కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కు ఆ దేవస్థానం చైర్మన్ జి.గోవర్ధన్ రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు, ఈవో లు కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వచ్చే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పలు విషయాలపై ఎమ్మెల్యే వారితో చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర అక్టోబర్ 16 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు-సూదన్ రెడ్డి (జిఎంఆర్) కలిశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయనతోపాటు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అలాగే టిబి అధికారులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో మరియు కవులు, కళాకారులు, మేధావులు, రచయితలు, ప్రముఖులు, జిల్లా అధికారులు ముఖ్యమైన ప్రజా ప్రతినిధులతో కూడా ఎమ్మెల్యే కలిశారు.